
జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్ , విజయవాడ | సంపుటి : 01 సంచిక : 83 | మంగళవారం , ఏప్రిల్ 28 , 2026 , | పేజీలు -8 | వెల : 2 /-

# బీఆర్ఎస్ చచ్చిపోయింది

## సీఎం స్ట్రాంగ్ కౌంటర్స్

హైదరాబాద్ :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన బీఆర్ఎస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శల ఘాటు పెంచారు. ఆ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని, అది కేవలం గతం మాత్రమేనని తేల్చి చెప్పారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీపై స్పందిస్తూ, "ఉన్న పార్టీకే దిక్కులేదు.. ఇక కొత్త పార్టీతో ఏం చేస్తారు?" అంటూ ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం మనుగడ కోల్పోయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "బీఆర్ఎస్ చచ్చిపోయిన పార్టీ. ఒక శవాన్ని ఎంత అందంగా అలంకరించినా ప్రయోజనం ఉండదు. ఆ పార్టీ పరిస్థితి కూడా అలాగే ఉంది" అంటూ విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అహంకారంతో వ్యవహరించిన కేసీఆర్ కుటుంబానికి, ప్రజలకు మధ్య ఏనాడో బంధం తెగిపోయిందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం అంతా ఒక్కటేనని, ప్రజల ముందు వాళ్ళు ప్రదర్శించేది కేవలం తెచ్చిపెట్టుకున్న నటన మాత్రమేనని ఎద్దేవా



చేశారు.కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి..కేసీఆర్ ఆరోగ్యంపై స్పందిస్తూ.. ఆయన ఆరోగ్యంగా ఉండాలనే తాము కోరుకుంటామని రేవంత్ అన్నారు. "ఆయన ఆరోగ్యంగా ఉంటేనే మాకు మంచిది. ఆయన చావును నేనెందుకు కోరుకుంటాను? ఆయన మరమనిషో కాదో ఆయన కుటుంబ సభ్యులకే తెలియాలి" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రస్తుతం కేసీఆర్ 'విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి' అని, తమ ప్రభుత్వానిది వివక్ష లేని పాలన అని, ప్రస్తుతం తమకు అసలైన ప్రతిపక్షమే లేదని ధీమా వ్యక్తం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ గురించి మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కేవలం కొన్ని సాంకేతిక లోపాలను మాత్రమే ఎత్తిచూపిందని స్పష్టం చేశారు. "నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు వద్దని మాత్రమే కోర్టు చెప్పింది. అయితే, కాళేశ్వరం అక్రమాలపై తుది చర్యలు సీబీఐ (జదీ×) విచారణ తర్వాతే ఉంటాయి" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిని బట్టి చూస్తే రాబోయే రోజుల్లో కాళేశ్వరం అంశం గులాబీ నేతలకు పెద్ద చిక్కులు తెచ్చిపెట్టేలా కనిపిస్తోంది.

బీజేపీ సీఎం ప్రమాణస్వీకారాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకుందాం..

# బెంగాల్ ప్రజలకు మోదీ లేఖ



న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారానికి సోమవారం సాయంత్రం తెరపడటంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో తాను జరిపిన విస్తృత పర్యటన రాజకీయంగా, ఆధ్యాత్మిక ఎదుగుదల పరంగా తనకెంతో ఉపకరి ంచిందని ఆ లేఖలో పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్రాభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను రాష్ట్ర ప్రజల ముందు ఉంచానని, అయినప్పటికీ ఈ లేఖ ద్వారా తన మనోభావాలని రాష్ట్ర ప్రజలందరితోనూ పంచుకోవాలని అనుకుంటున్నానని చెప్పారు.బెంగాల్ సోదర, సోదరీమణుల్లారా అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో అసాధారణ శక్తిని తాను అనుభూతి పొందానని, తీవ్రమైన వేడి, వరుస ర్యాలీల్లో పాల్గొన్నప్పటికీ తనకెలాంటి అలసట రాలేదని చెప్పారు. 'ఈ ర్యాలీలు, రోడ్‌షోలు నాకొక యాత్రలాంటి అనుభూతినిచ్చింది. మా కాళి భక్తులతో కలిసి నేను ఎప్పుడు వెళ్లినా ఆ తల్లి నాలో రెట్టించిన శక్తిని నింపుతున్నట్టు అనిపిస్తుంది. 2024 జనవరిలో అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన జరిగిన 11 రోజులు ఉపవాసం చేశాను. అప్పటిలాగా బెంగాల్ ప్రచారంలో కూడా అలాంటి ఆధ్యాత్మిక అనుభూతే నాకు కలిగింది' అని మోదీ వెల్లడించారు.బెంగాల్‌లో పాల్గొన్న ర్యాలీలు, రోడ్‌షోలలో ప్రజల నుంచి హృదయాన్ని కదలించే ఎన్నో మెసేజ్‌లు, ఫోటోలు తనకు అందాయని, వాటిని ఎప్పటికీ మరచిపోలేనని మోదీ తెలిపారు. ఎంత అర్ధరాత్రయినా వీలు చూసుకుని వాటిని చదవడంతో పాటు స్పందిస్తుంటానని చెప్పారు. యువకులు, మహిళలు, ఆడకూతుళ్లు, పెద్దలు సహా అన్ని వయస్సుల వారు చూపిస్తున్న ఆదరణ మరువలేనని, వారే తనకు అత్యంత విలువైన సంపద అని అభివర్ణించారు. బెంగాల్ సత్వర అభివృద్ధిని ప్రజలు కోరుకుంటున్న విషయం తాను గ్రహించానని, హద్దుగా సంకల్పంతో ఉన్నారని చెప్పారు.

## చంద్రబాబుతో పొత్తు వెనుక

# అసలు రహస్యం అదే..

హైదరాబాద్ :సుదీర్ఘ విరామం తర్వాత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన మార్క్ రాజకీయ విశ్లేషణతో విరుచుకుపడ్డారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అటు పొరుగు రాష్ట్ర రాజకీయాలను, ఇటు కేంద్రంలోని బీజేపీ తీరును, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు. తెలంగాణ ప్రయోజనాల కోసం తానేనాడు రాజీ పడలేదని, భవిష్యత్తులోనూ ఒక రక్షణ కవచంలా పోరాడుతానని స్పష్టం చేశారు.గత రాజకీయ పరిణామాలపై కేసీఆర్ ఆసక్తికర



వ్యాఖ్యలు చేశారు. 2009లో తెలుగుదేశం పార్టీతో తాము పొత్తు పెట్టుకోవడం వెనుక ఒక బలమైన రాజకీయ వ్యూహం ఉందని వెల్లడించారు. అప్పటి వరకు సమైక్య వాదాన్ని వినిపిస్తున్న చంద్రబాబు నాయుడు నోటి వెంట 'జై తెలంగాణ' అనిపించడమే లక్ష్యంగా తాము ఆనాడు అడుగులు వేశామని చెప్పారు. ఆనాడు తాము వేసిన వ్యూహాత్మక అడుగు వల్లే తెలంగాణ ఉద్యమం మరో మలుపు తిరిగిందని ఆయన గుర్తుచేశారు.హైదరాబాద్ కోసం సోనియాతో పోరాటం!తెలంగాణ ఏర్పాటు సమయంలో ఎదురైన ఒత్తిడిని కేసీఆర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరం విషయంలో రాజీ పడాలని అప్పటి యూపీఏ అధినేత్రి సోనియా గాంధీ వెల్లడించారు.

కేసీఆర్ తన గురించి ఎప్పుడెప్పుడు మాట్లాడతాడా అని చూస్తున్నాడు..

# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్ :కేసీఆర్ మీటింగ్ రోజే సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్‌చాట్ నిర్వహించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డిది చిట్ చాట్ కాదు.. చీట్ చాట్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డిది ఐడెంటిటీ క్రైసిస్ అని ఎద్దేవా చేశారు.హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తన పేరు ప్రస్తావిస్తాడని రేవంత్ రెడ్డి ఎదురుచూస్తున్నాడని అన్నారు. రేవంత్ రెడ్డిని ఎవరూ గుర్తించడం లేదని.. యాంకర్లు గుర్తుపట్టడం లేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు కూడా నిన్ను గుర్తించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి పరిచయ కార్యక్రమం అని పెట్టుకోండి.. ఎవరొద్దన్నారు అని మండిపడ్డారు. కేసీఆర్ గురించి చాలామంది చాలా మాట్లాడుతారని తెలిపారు. అన్నింటి గురించి స్పందించే టైమ్ లేదు.. మాకు చాలా పనుంది పేర్కొన్నారు.చీఫ్ మినిస్టర్.. చీప్ మాటలు మాట్లాడితే బాగుండదని హితవు పలికారు. విషయం మాట్లాడే తెలివి.. ఈ ముఖ్యమంత్రికి లేదని విమర్శించారు. ఎంతసేపూ బూతులు, విషయం చిమ్మడం మాత్రమే ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చతికిలపడి 12 ఏండ్లు అవుతుందని అన్నారు.

## కౌంటింగ్ వేళ..

# విజయ్ కు బిగ్ రిలీఫ్



తమిళనాడు: తమిళనాడులో శాసనసభ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఇక అందరి దృష్టీ కూడా మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపుపై పడింది. ఈ ఎన్నికల ఫలితాల కోసం అందరూ ఉత్కం ఠగా ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికల్లో విజయ్ నూతన రాజకీయ శక్తిగా రంగప్రవేశం చేయ డం దీనికి ప్రధాన కారణం. ఆయన స్థాపించిన తమిళగ వెట్రి కజగం రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇచ్చింది. గెలుపోటముల అంతర్యాన్ని తగ్గించడమే కాకుండా, ఫలితాలను తారుమారు చేయగలిగుతుందని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగు తోంది.ఈ పరిణామాల మధ్య విజయ్ కు భారీ ఊరట లభించింది. అసెంబ్లీ ఎన్నికల సమ యంలో విజయ్ ప్రకటించిన ఆస్తుల అఫిడవిట్ తప్పుల తడకగా ఉందని, దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ తో విచారణ జరిపించాలని కోరుతూ తాజాగా దాఖలైన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు ఎస్‌ఏ ధర్మాధికారి, తోసిపుచ్చింది.

## బెంగాల్ లో అనుకున్నదే జరుగుతోందా


# ఫలితాల పై మమత క్లియర్ సంకేతాలు..



పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్ లో గెలిచేదెవరు. ఈ సాయంత్రంతో రెండో విడత ఎన్నికల ప్రచారం పూర్తి కానుంది. ఈ నెల 29న రెండో విడత పోలింగ్ కు ఏర్పాట్లు జరుగు తున్నాయి. తొలి విడత పోలింగ్ తరువాత బీజేపీ నేతలు తమదే విజయం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటు సీఎం మమతా సైతం తమ గెలుపు ఖాయమని చెబుతున్నారు. అయితే.. గతం కంటే భిన్నంగా రికార్డు స్థాయిలో జరిగిన ఫలితాల పైన కొత్త అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యల ఫలితాల పైన స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి.బెంగాల్ లో రెండో విడత పోలింగ్ ప్రచారం ముగింపు వేళ సీఎం మమతా ఓటర్లకు సందేశం ఇచ్చారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ తన ఎన్నికల ప్రచారం ముగించారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఏర్పాటు సమయంలో మరోసారి వస్తానని ధీమా వ్యక్తం చేసారు. కాగా... సీఎం మమతా బెనర్జీ ఓటర్లకు సందేశంగా చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. అందు లో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో 'మా-మాటి-మానుష్' (తల్లి, నేల, ప్రజలు) విజయం ఖాయమని పేర్కొన్నారు. బెంగాల్ సంస్కృతి, వారసత్వాన్ని రక్షించుకోవాలని, విభజన శక్తులను తిప్పికొట్టాలని ఓటర్లను కోరారు. 'మా-మాటి-మానుష్ ఇక అంచనాలకు సంబంధించిన విషయం కాదు, కాలమే సమాధానమిస్తుంది' అని అన్నారు. ఐకమత్యం, సంస్కృతి, నాగరికత బెంగాల్‌కు గర్వకారణమని, బెంగాల్ వార సత్వాన్ని దిగజార్చాలనుకునే విభజన, విధ్వంసకర శక్తులకు రాష్ట్రంలో చోటులేదని పరోక్షంగా బీజేపీని ప్రస్తావిస్తూ మమత బెనర్జీ ఘాటుగా విమర్శించారు. బీజేపీకి ప్రజలే తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు.బీజేపీ - టీఎంసీ పార్టీల ధీమా... పెరుగుతున్న ఉత్కంఠరాష్ట్రంలో అభివృద్ధి నలుదిశలకు విస్తరి స్తున్న తరుణంలో ఏ దుష్టశక్తీ దానిని అడ్డుకోలేదని పేర్కొన్నారు.

## ఇరాన్‌కు ట్రంప్ లాస్ట్ వార్నింగ్..

# 3 రోజుల్లో తేల్చకపోతే బాంబులే!



అమెరికా :మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్, అమెరికా దేశాల మధ్య మాటల యుద్ధం ఇప్పుడు ముగింపు దశకు చేరుకుంటోందా లేదా మహా యుద్ధానికి దారితీస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది. తాజాగా ఇరాన్ ఓ కొత్త ప్రతిపాదనను అమెరికా ముందు ఉంచగా.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం ఇరాన్ విదేశాంగ మంత్రి రష్యా పర్య టనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 3 రోజుల అల్టిమేటం జారీ చేశారు.హోర్ముజ్ జలసంధిని తెరవండి.. ఇరాన్ ఆఫర్‌యుద్ధాన్ని ఆపేందుకు ఇరాన్ రెండు దశల ప్రణాళికను వైట్ హౌస్‌కు పంపింది. మొదటి దశలో అమెరికా నౌకాదళం హోర్ముజ్ జలసంధి వద్ద విధించిన దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని ఇరాన్ కోరింది. ఒకసారి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాక, రెండో దశలో అణు ఒప్పందం, ఇతర భద్రతా అంశాలపై చర్చలు జరుపుతామని ఇరాన్ స్పష్టం చేసింది. భద్రతకు గ్యారెంటీ, నష్టపరిహారం, కొత్త చట్టపరమైన ఒప్పందం ఉంటేనే చర్చలు సాధ్యమని ఇరాన్ విదేశాంగ శాఖ తేల్చి చెప్పింది.ట్రంప్ ఆగ్రహం.. 3 రోజుల అల్టిమేటంఇరాన్ ప్రతిపాదనలను పక్కన పెట్టిన ట్రంప్, ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ రష్యా పర్యటనపై మండిపడ్డారు. ఇరాన్ ఒకవైపు చర్చలంటూనే, మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చేతులు కలపడంపై ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. వచ్చే 3 రోజుల్లోగా అమెరికా హెచ్చరించారు.

## ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో సచిన్

# అన్ స్టాపబుల్ అన్న చంద్రబాబు..!

అమరావతి : ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు విద్యార్థులు, పూర్వ విదా ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఏయూ వందేళ్ల పండుగతో పాటు రేపు గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం తాను ఇక్కడికి వచ్చానన్నారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్థిక సంస్కరణలు వచ్చాక 15 బిలి యన్ డాలర్ల పెట్టుబడి పెడు తున్నారంటే అది విశాఖ గొప్పతనం అన్నారు. గూగుల్ కంటే ము ందుగానే ఏయూ ప్రపంచాన్ని విశాఖతో కనెక్ట్ చేసిందని, 57 దేశాల విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారంటే రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం




అన్నారు.విశాఖ విశ్వనగరం, గ్లోబల్ సిటీ అని, ఇది అన్ స్టాపబుల్ అని, ఎవరూ ఆపలేరని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో 53 యూనివర్సిటీలు ఉంటే. అన్నింటికీ ఏయూ దిక్సూచి, లీడర్ అన్నారు. కేవలం చదువు చెప్పడమే కాదు, తెలుగు వైభవానికి ఏయూ కృషి చేస్తోందన్నారు. విద్య, సాహిత్య రంగాల్లో ప్రముఖులను కళా ప్రపూర్ణ అవార్డుతో అభినం దిస్తున్నారన్నారు. ఎంతోమంది నాయకులను తయారు చేసిన గడ్డ ఏయూ అని, రాజకీయ ఉద్దండులు ఇక్కడ నుంచి వచ్చారని తెలిపారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు నాలెడ్జ్, ఇన్నోవేషన్, స్టార్టప్ లపై దృష్టి పెట్టాలని చంద్రబాబు కోరారు. మీరు ఉద్యోగం చేయడం కాదు, పది మందికి ఉద్యోగం ఇచ్చే శక్తి మీకు రావాలన్నారు. దీనికి ప్రభుత్వం సహక రిం చడాని కి సిద్ధంగా ఉందన్నారు.

# తెలంగాణలో పది ఫలితాల విడుదల ముహూర్తం ఈ సారి ప్రత్యేకంగా..



హైదరాబాద్ :పది పరీక్షలు రాసిన విద్యార్థులకు బిగ్ అలర్ట్. పరీక్షా ఫలితాల వెల్లడి పైన పదో తరగతి బోర్డు కసరత్తు వేగవంతం చేసింది. ఇప్పటికే సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. వీలైనంత త్వరగా ఫలితాలు వెల్లడి దిశగా బోర్డు కార్యాచరణ అమలు చేస్తోంది. ఫలితాల ప్రక్రియ పైన ఎప్పటికప్పుడు ప్రభు త్వానికి సమాచారం ఇస్తోంది. ఇక.. ఫలితాల వెల్లడి ముహూర్తం దాదాపు ఖరారు చేసింది. ఈ సారి మార్కులు వెంటనే తెలుస ుకునే అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణలో పది ఫలితాల వెల్లడికి ముహూర్తం దాదాపు ఫిక్స్ అయింది. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్ 16తో ముగిసాయి. సమాధాన పత్రాల మూల్యాంకనం కూడా ముగిసింది. పేపర్ల స్కానింగ్ కూడా ముగిసిన వెంటనే మార్కుల క్రోడీకరణ (ట్యాబ్యులేషన్) కొనసాగుతోంది. ఎటువంటి అడ్డంకులు లేకుంటే మే 4 లేదా 5వ తేదీల్లో అధికారికంగా ఫలితాలు విడుదల చేయాలని విద్యాశాఖ నిర్ణయానికి వచ్చింది. రాష్ట్రంలో పది పరీక్షలకు 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచే జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 25వ తేదీతో మూల్యాంకనం ప్రక్రియ ముగిసింది. మార్కుల క్రోడీకరణకు పది రోజుల సమయం పడుతుంది. ఈ ప్రక్రియను పూర్తి చేసి అనుకున్న దానికంటే ముందుగానే ప్రకటించాలని విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. ఫలితాల వెల్లడి సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో కసరత్తు కొనసాగుతోంది.వాట్సప్ ద్వారా అందుబాటులోకి మార్కులుఇక, ఫలితాల వెల్లడి పైన ఈ ఏడాది తెలంగాణ రాజ బోర్డు విద్యాం స్థల కోసం కీలక నిర్ణయాలను అమలు చేస్తోంది. కొత్త విధానం అమల్లోకి తెస్తోంది. అధికారిక వెబ్‌సైట్‌తోపాటు వాట్సాప్‌లోనూ తెలుసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఇప్పటికే హాల్‌టికెట్లను సైతం వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే వెసులుబాటు కల్పించటంతో.. ఫలితాలను సైతం అదే విధంగా అందు బాటులోకి తీసుకు రావాలని డిసైడ్ అయింది. వాట్సాప్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలంటే 80969 58096 నంబర్‌కు 'ఎఱ' అని మెసేజ్ పంపించాలి. ఆ తర్వాత ఎస్సెస్సీ రిజల్ట్స్ అని టైప్‌చేసి హాల్‌టికెట్ నంబర్, ఇతర వివరాలు నమోదు చేయాలి. ఆ వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతాయి. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే మే 5న తెలంగాణ పదో తరగతి ఫలితాల వెల్లడికి అధికారులు తుది కసరత్తు చేస్తున్నారు.

## కవిత కొత్త పొలిటికల్ పార్టీని ఎందుకు పెట్టారో చెప్పండి కేటీఆర్: ఎమ్మెల్యే సామేల్



హైదరాబాద్, ఏప్రిల్27: మీ సోదరి కవిత ఎందుకు పొలిటికల్ పార్టీ పెట్టారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను తుం గతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు రేగు కంపలాగ కవిత తగిలారని వ్యాఖ్యానించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే సామేల్.. సీఎం రేవంత్‌పై కేటీఆర్, కవిత చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. మీ ఇంట్లో ఫ్రస్టేషన్‌ను బయట ఎందుకు చూపిస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం చేశారని కవిత అడుగుతున్నారని.. ముందు ఆమెకు సమాధానం చెప్పాలని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. లిక్కర్ కేసులో తన ప్రమేయం లేదని కవిత అంటున్నారని.. నిజంగానే ప్రమేయం లేకుంటే తీహార్ జైలుకు ఎందుకు వెళ్లారో చెప్పాలని కవితను ప్రశ్నించారు ఎమ్మెల్యే సామేల్.అమరవీరుడు శ్రీకాంతాచారి తల్లిని కాదని కవితకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు చేసిన సామేల్.. దీని వెనక ఉన్న రహస్యమేంటో చెప్పాలని కవితను ప్రశ్నించారు. ఇంటి పోరుతో ఇబ్బంది పడుతున్న మీరు.. మంది జోలికి ఎందుకు పోతున్నారంటూ సెటైర్లు వేశారు.సీఎం రేవంత్ రెడ్డిని ఎవరూ గుర్తుపట్టట్లేదని కేటీఆర్ అంటు న్నారని.. కేటీఆర్‌ను గుర్తుపట్టే స్థలాలు తనకు బాగా తెలుసునని సామేల్ వ్యాఖ్యానించారు. గుంట నక్కలు, తోడేళ్ళు అందరూ మీ వద్దనే ఉన్నారంటూ కేటీఆర్‌పై ఎమ్మెల్యే ఫైర్ అయ్యా రు.మరో పదేళ్ల కాంగ్రెస్ పార్టీని కదిలించే దమ్ము ఎవరికి లేదని ఎమ్మెల్యే సామేల్ స్పష్టం చేశారు.

# మైమరిపించే కేరళ అందాలు.. చూడాలంటే రెండు కళ్లు సరిపోవు.. బడ్జెట్ ధరలోనే బెస్ట్ ట్రిప్..



హైదరాబాద్ :భారత్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వం.. మనదేశంలోని రాష్ట్రాల్లో ఎన్నో పర్యాటక ప్రదే శాలు ఉన్నాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ప్రాం తం ఎంతో ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. హిమా లయ పర్వతాల నుంచి కన్యా కుమారి వరకు ఎన్నో చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి రమణీ యమైన ప్రదేశాలకు నెలవుగా భారత్ ఉంది. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో గాడ్స్ ఓన్ కంట్రీగా పేరుగాంచిన కేరళ గురించి చెప్పాలంటే మాటలు రావు. చూడాలంటే రెండు కళ్లు చాలవు. అంత అద్భుతంగా ఈ ప్రాంతం ఉం టుంది. అందుకే కేరళను గాడ్స్ ఓన్ కంట్రీ అని పిలుస్తుంటారు. ఈ వేసవిలో ఫ్రెండ్స్, ఫ్యామిలీతో కేరళ టూర్ వేయాలని ఉందా..? అయితే మీకోసం రైల్వే శాఖ అద్భుతమైన ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో బడ్జెట్ ధరలోనే ఎంచక్కా కేరళ అందా లను తనివితీరా వీక్షించే అవకాశం కలు గుతోంది.కేరళ అందాలను చూడాలని ఉందా..? తక్కువ ధరకే గాడ్స్ ఓన్ కంట్రీని చుట్టేయాలని అనుకుంటున్నారా..? అయితే మీకో గుడ్ న్యూస్.. కేరళ టూర్ ను ఇప్పుడు తక్కువ ధరకే రైల్వే శాఖ అందుబాటులోకి తీసు కొచ్చింది. ప్రస్తుతం పిల్లలకు వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో కుటుంబంతో కలిసి కేరళ టూర్ ప్లాన్ చేయండి. ఈ మేరకు ఐఆర్? సీటీసీ టూరిజం అద్దిరిపోయే ప్యాకేజీని అందు బాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ మొత్తం ఐదు రాత్రులు, ఆరు పగళ్లు సాగుతుంది. ఈ టూర్ లో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ నుంచి ట్రైన్ స్టార్ట్ అవుతుంది. ఆ తర్వాత నల్గొండ, గుంటూరు, తెనాలి రైల్వే స్టేషన్లలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి. రిటర్న్ జర్నీలో మీరు ఈ ప్రాంతాల్లో దిగే అవకాశం కూడా ఉంది.సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రైలు మధ్యాహ్నం 2 గంటల 25 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. రాత్రంతా జర్నీ సాగుతుంది. తెల్లారి అలువా స్టేషన్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి మున్నార్ ప్రాంతాన్ని సందర్శిస్తారు. రాత్రికి మున్నార్ లో బస చేశాక.. మరుసటిరోజు ఎవరికులం నేషనల్ పార్క్ లో పర్యటిస్తారు. అనంతరం టీ మ్యూజియం, మెట్టుపెట్టి డ్యామ్ పర్యటన ఉంటుంది. మరుసటిరోజు అలెప్పిలోని బ్యాక్ వాటర్ అందాలను వీక్షిస్తారు. ఆ తర్వాత మరుసటిరోజు ఎర్నాకుళం స్టేషన్ కు చేరుకుని ఉదయం 11 గంటల 15 నిమిషాలకు ట్రైన్ స్టార్ట్ అవు తుంది. రాత్రంతా జర్నీ ఉంటుంది. తిరిగి మరుసటిరోజు ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు చేరుకోవడంతో జర్నీ ముగుస్తుంది.

## మెదక్ జిల్లాలో అగ్ని ప్రమాదం.. ట్రావెల్స్ బస్సు దగ్ధం



మెదక్ జిల్లా, ఏప్రిల్ 27 : మెదక్ జిల్లాలోని మాసాయిపేట వద్ద చీఎ-44పై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. ఈ బస్సులో ఒక్క సారిగా మంటలు చెలరేగడంతో ఈ ఘటన జరిగింది. అదృష్టవశాత్తూ డ్రైవర్, క్లీనర్ అప్ర మత్తంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రిపేర్ ముగించుకుని వసుండగా..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో సాంకేతిక సమస్య తలెత్తడంతో, దానిని రిపేర్ చేయించడం కోసం హైదరాబాద్ నుంచి మెదక్ తీసుకువచ్చారు. రిపేర్ పనులు పూర్తయిన తర్వాత ఈరోజు (సోమవారం) తెల్లవారుజామున డ్రైవర్, క్లీనర్ బస్సును తీసుకుని తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరారు. మాసాయిపేట పరిసర ప్రాంతాల్లో చీఎ-44పై ప్రయాణిస్తుండగా, బస్సు ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును రోడ్డు పక్కన నిలిపివేశారు. మంటలు నిమిషాల వ్యవధిలోనే బస్సు మొత్తానికి వ్యాపించాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో డ్రైవర్, క్లీనర్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సులో నుంచి కిందకు దూకేశారు. దీంతో వారు క్షేమంగా బయటపడ్డారు.

# మే1 నుంచి సినిమా థియేటర్ల బంద్..



హైదరాబాద్ :తెలంగాణ సినిమా థియేటర్ల వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ ప్రశ్నాం ర్థకంగా మారు తున్న తరుణంలో, ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణ యా నికి సిద్ధమయ్యారు. మే 1 నుంచి థియే టర్లలో సినిమా ప్రదర్శనలను నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మల్టీప్లెక్స్ ల తరహాలోనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా పర్సంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాల ని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఇటీవల నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మే 1 నుంచి థియేటర్లలో సినిమా ప్రదర్శనలను నిలిపివేస్తామని తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మల్టీప్లెక్స్ ల తరహాలోనే సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా పర్సంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాలని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఇటీవల నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా 450 సింగిల్ స్క్రీన్లు ఉండగా.. హైదరా బాద్ లో 150 కొనసాగుతున్నాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో పర్సటేంజ్ విధానం తీసుకురావాలనేది వారి ప్రధాన డిమాండ్. అయితే ఈ విషయాన్ని నిర్మాతల గిల్డ్ వ్యతిరేకించింది. థియేటర్లకు పర్సంటేజీ ఇవ్వడం కుదరని స్పష్టం చేసింది. థియేటర్ల మూసివేత తప్పదా..పర్సెంటేజ్ విధానికి అంగీకరించే డిస్ట్రిబ్యూటర్లతో మాత్రమే ఎగ్జిబిటర్లు పనిచేస్తారని తెలంగాణ కంట్రోలర్స్ అండ్ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ చెడుతోంది. ప్రస్తుత అద్దె విధానం వల్ల సింగిల్-స్క్రీన్ థియేటర్లు ఇబ్బందులు పడుతున్నాయని, వాటికి వసూళ్లలో సరైన వాటా అవసరమని స్పష్టం చేస్తోంది. ప్రతిపాదిత నమూనా ప్రకారం, పంపిణ దారులు, నిర్మాతలు మొదటి వారంలో 60 శాతం, రెండవ వారంలో 50 శాతం, మూడవ వారంలో 40 శాతం ఆదాయాన్ని పొందుతుండగా, మిగిలిన మొత్తాన్ని ఎగ్జిబిటర్లు ఉంచుకు ంటారు భాగస్వాముల మధ్య చర్చల అనంతరం ఈ నమూనాను ఖరారు చేసినట్లు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్లడించింది. దీంతో.. ఇప్పుడు సమ్మెకు విధించిన డెడ్ లైన్ దగ్గర పడుతుండటంతో ఈ అంశం లో ఎలాంటి నిర్ణయాలు మారుతోంది.

## ఇందిరమ్మ ఇళ్లపై సర్కార్ స్పెషల్ ఫోకస్.. జూన్ నాటికి లక్ష గృహప్రవేశాలే లక్ష్యం, అర్హుల గుర్తింపు వేగవంతం



హైదరాబాద్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇం దిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతి కార్యక్రమాల అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక సమీక్షలు ప్రారంభించారు. జిల్లాల మంత్రులు, కలెక్టర్లతో నిర్వహించే ఈ సమీక్షల్లో క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెం డాగా ఉంది. నియోజకవర్గానికి 3500 ఇళ్ల లక్ష్యంగా.. పెండింగ్ బిల్లుల చెల్లింపులు వంటి కీలక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకో నున్నారు. జూన్ మొదటి వారానికల్లా లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణలోని నిరు పేదలకు సొంత గూడు కల్పించటమే ధ్యేయ ంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ సమస్యల పరిష్కారానికి ఉద్దేశి ంచిన భూ భారతి అమలుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి యుద్ధప్రాతిపదికన సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు లేవ నెత్తిన రెవెన్యూ, గృహనిర్మాణ సమస్యలకు పరి ష్కారం కనుగొంటామని ఇచ్చిన హామీ మేరకు మంత్రి ఈ ప్రత్యేక భేటీలకు శ్రీకారం చుట్టారు. ఇవాళ ఉదయం నిజామాబాద్, మధ్యాహ్నం ఆదిలాబాద్ ఉమ్మడి చేశారు.

## ఇది మన హైదరాబాదేనా'.. సైకిల్ ట్రాక్‌పై యువతికి చేదు అనుభవం..




హైదరాబాద్ :దేశంలోనే అత్యంత సురక్షితమైన నగరంగా పేరొందిన హైదరాబాద్ నగరంలో ఓ యువతికి భయంకరమైన అనుభవం ఎదురైంది. ఉదయం పూట రన్నింగ్ చేస్తున్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆమె ముందు అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఉదయం పూట, రద్దీగా ఉండే ప్రాంతంలోనే మహిళలకు రక్షణ కరువవ్వటంపై నెటిజన్లు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమ్మాయి పట్ల అస భ్యంగా ప్రవర్తించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.మహిళల భద్రత విషయంలో హైదరాబాద్ నగరం మరో సారి చర్చనీయాంశమైంది. ఐటీ కారిడార్‌లోని గండిపేట పరిసరాల్లో ఉన్న ప్రతి ష్ఠాత్మక సోలార్ సైకిల్ ట్రాక్‌పై ఉదయం రన్ని ంగ్‌కు వెళ్లిన ఓ యువతికి ఓ వ్యక్తి నుండి వికృత వేధి ంపులు ఎదురయ్యాయి. ఉదయం 6: 15 గం టల సమయంలో.. ట్రాక్ పక్కనే ఉన ్న ఒక వ్యక్తి ఆమెను చూస్తూ వ్యక్తం చేసింది.

## పెట్రోల్, డీజిల్ దొరకటం సమస్యగా ఉంటే.. ఇలా చేయండి..



హైదరాబాద్ :పెట్రోల్, డీజిల్ కొరత పైన ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తెలుగు రాష్ట్రాల్లో పలు బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం వాహ నదారులు పెద్ద ఎత్తున క్యూ లైన్లలో కనిపి స్తున్నారు. దీంతో, ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఏపీలో ఇంధన కొరత పైన అక్కడి ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అదే సమ యంలో తెలంగాణలోనూ కొరత ఉందంటూ వాహనదారులు పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుంటున్నారు. ఈ సమయంలో వీరికి ప్రభుత్వం కీలక సూచన చేసింది. తెలంగాణలో పెట్రోల్ కొరత ఉందంటూ హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుంటున్నారు. ఇక పెట్రోల్ సమస్య పెరుగుతుందనే ఆందోళనతో పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. షేక్‌పేట్, గచ్చిబౌలి, మాదా పూర్, కూకట్‌పల్లితోపాటు పలు బంకుల వద్దకు పెద్ద సంఖ్యలో క్యూకట్టారు. కాగా, జేఎన్‌టీయూ ఎదురుగా ఉన్న ఓ బంకు సాయంత్రం 5గంటలకే మూతపడింది. అలాగే, బాలానగర్ మెట్రో స్టేషన్, చిత్తారమ్మ దేవాల యం సమీపాన బంకుల వద్ద కూడా ఇదే పరిస్థితి ఉంది. రైతులు పెద్ద ఎత్తున డీజిల్ కొనుగోళ్ల కోసం సమీప పెట్రోల్ బంకుల వద్దకు చేరుకుంటున్నారు. దీని పైన తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషన్ స్టీఫెన్ రవీంద్ర కీలక ప్రకటన చేసారు. తెలంగాణలో డీజిల్, పెట్రోల్ కొరత లేదని.. పూర్తి నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. పక్క రాష్ట్రంలో సమస్య కారణంగా సరిహద్దు జిల్లాల్లో కొనుగోళ్లు పెరిగాయని వివరించారు.వినియోగదారులకు కీలక సూచనలుఅదే విధంగా పలు సమస్యల కారణంగా కొన్ని బంకులు మూసేసామని... సమస్య పరిష్కారం స్పష్టం చేసారు.

## అంబర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..



హైదరాబాద్, ఏప్రిల్ 27: అంబర్‌పేట్ చౌరస్తాలోని రెనో, మహీంద్ర షోరూమ్స్‌లో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభ వించి ంది. మంటలు భారీగా ఎగిసిపడుతున్నాయి. ప్రమాదాన్ని పసిగట్టిన వెంటనే షోరూమ్ యజమానులు.. అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. మంటలార్పుతున్నారు. ప్రమాదానికి గురైన షోరూమ్స్ వెనుక వైపు గృహసముదాయా లు ఉన్నాయి. అగ్నికీలలు ఎగసిపడుతుం డటం, ప్రమాద తీవ్రత అధికంగా ఉం డటంతో.. షోరూమ్స్‌కి ఆనుకుని ఉన్న ఇళ్లలోని ప్రజలను ఖాళీ చేయించారు పోలీ సులు.అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంత మంతా దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావి స్తున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా.. షోరూమ్‌లోని వాహనాలన్నీ దగ్ధమయ్యాయని.. భారీగా ఆస్తి నష్టం కలిగిందని షోరూమ్ తెలిపారు.

# టమాటా: అప్పుడు రూపాయికే కేజీ. ఇప్పుడు..



హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధరలు మళ్లీ మం డుతున్నాయి. గత నెలలో రూపాయికే కిలో అమ్ముడుపోయిన టమాటా, ఇప్పుడు ఏకంగా అర్ధ సెంచరీ దాటేసింది. ఈ ధరల పెరు గు దలపై సామాన్యుడు షాక్ తింటుంటే, రైతు కన్నీటి కథ మాత్రం వేరేలా ఉంది.వంటింట్లో రారాజుగా వెలిగే టమాటా ఇప్పుడు సామా న్యుడి జేబుకు చిల్లు పెడుతోంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన ధరలు మళ్లీ ఆకాశాన్నంటుతున్నాయి. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో కిలో టమాటా ధర రూ. 50 నుంచి రూ. 60 వరకు పలుకుతోంది. అయితే, ఈ ధరల పెరుగుదల వెనుక సాగు తగ్గడం, ఎండల తీవ్రత వంటి కారణాలు ఉన్నాయని వ్యాపారులు చెబుతుండగా.. క్షేత్రస్థాయిలో టమాటా రైతు గోడు మాత్రం వర్ణనాతీతంగా ఉంది.మార్కెట్‌లో 'ఎర్ర'బడ్డ ధరలు.. సామాన్యుడికి బేజారు హైదరా బాద్ లోని హోల్‌సేల్ మార్కెట్లలో కిలో రూ. 30 నుంచి రూ. 40 మధ్య అమ్ముడవుతుండగా, రిటైల్ షాపులు, సూపర్ మార్కెట్లకు వచ్చేసరికి అది రూ. 50 నుంచి రూ. 60 కి చేరుతోంది. ఏపీలోని మదనపల్లి వంటి ప్రధాన మార్కెట్లలోనూ ఇదే పరిస్థితి. నిన్నమొన్నటి వరకు కిలో రూ. 5 నుంచి రూ. 10 కి దొరికిన టమాటా, ఇప్పుడు ఒక్కసారిగా రేటు పెంచేయడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. కూరగాయల సంచిలో రెండు కిలోలు వేసుకునే వారు, ఇప్పుడు అరకిలోతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.
రైతు కన్నీరు: అప్పుడు ధర లేదు.. ఇప్పుడు పంట లేదు!టమాటా ధరలు పెరగడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పైకి కనిపిస్తున్నా, వాస్తవం మాత్రం చాలా చేదుగా ఉంది. సరిగ్గా నెల రోజుల క్రితం పరిస్థితిని గమ నిస్తే.. అప్పట్లో రైతుల దగ్గర నుంచి కిలో రూపాయికే వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌లో ప్రజలకు రూ. 5 కి అమ్మారు. కూలీల ఖర్చులు, రవాణా చార్జీలు కూడా రాకపోవడంతో విసుగు చెందిన రైతులు పంటను కోయకుండా పొలాల్లోనే వదిలేశారు. కొందరు రోడ్లపై టమాటాలను పారబోసి తమ నిరసనను వ్యక్తం చేశారు. భానుడి భగభగలకు పొలాల్లో ఉన్న నాటు టమాటా పంట అంతా నాశనమైపోయింది. పందిరి సాగు చేసిన రైతులకు మాత్రమే ఇప్పుడు కొంత పంట అందుబాటులో ఉంది.ప్రస్తుతం ధర పెరగడం వల్ల ప్రయోజనం పొందుతున్నది కేవలం 10 శాతం మంది రైతులు మాత్రమే. గత రెండు నెలలుగా పంట మునిగిపోయారు.

## ఎంబీబీఎస్ పట్టా అందుకున్న బీర్ల అయిలయ్య కూతురు బీర్ల అరుంధతి.

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:







ప్రముఖ విద్యాసంస్థ అయినకామి నేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి సతీమణి బీర్ల అనిత ప్రథమపుత్రిక బీర్ల అరుంధ తి ఎంబీబీఎస్ విద్యను విజయ వంతంగా పూర్తి చేసుకున్నారు. ఈసందర్భంగా కళాశాలలో ఘనం గా పట్టాభిషేక వేడుక గ్రాడ్యుయేష న్ నిర్వహించబడింది. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,అతిథులు పాల్గొని విద్యార్థులకృషిని అభినందించా రు. బీర్ల అరుంధతి తన విద్యాభ్యా సంలో చూపిన పట్టుదల,కృషి,అం కితభావం ద్వారా ఎంబీబీఎస్ పట్టాను అందుకున్నారు. ఆమెకు పట్టా ప్రదానం చేసిన సందర్భంగా వేదికపై గౌరవ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు,స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అరుంధతిని అభినందించారు. వైద్య విద్యపూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఆమెముందు కు సాగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఒక మంచి వైద్యురా లిగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ ఘన విజయంతో బీర్ల అరుంధతి తల్లీ తండ్రులు బీర్ల అయిలయ్య అనిత లకు,కుటుంబ సభ్యులకు,సన్నిహి తులకు గర్వకారణంగా నిలిచారు.

## ఒక్క సారి రక్తదానం చేస్తే మీ కుటుంబం కూడా 'రక్తదాత' కుటుంబంగా గుర్తించబడుతుంది జనసేన నాయకులు: ప్రేమ కుమార్



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 27

తలసీమియా రహిత తెలంగాణ రాష్ట్రం కోసం చత్రపతి ధర్మ రక్షణ సేన అధ్యక్షుడు కర్ర వేణు గోపాల్ ఆధ్వర్యంలో కేపీహెచ్బీ రోడ్ నెంబర్ 1 లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది తలసీమియా సోకిన వారికి నెలకు ఒకసారి రెండు నెలలకు ఒకసారి రక్త మార్పిడి చేయవలసి ఉంటుంది ఇప్పుడు వేసవికాలం కావడంతో రక్తం కొరత ఏర్పడుతుంది దానికి స్పందించి చత్రపతి ధర్మరక్షణ సేన తలసీమియా వ్యాధిగ్రస్తులకు సపోర్టుగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ తలసీమియా రహిత తెలంగాణ ఏర్పాటు కోసం అందరం కృషి చేయాలని, ప్రపంచంలోనే తయారు చైయలేనిది అంటే కేవలం రక్తం ఒకటే అని, యువత ఇలాంటి రక్తం దానం చేయడం చూసి ఒక్క సారి రక్తదానం చేస్తే మీ జీవితంలో మీరు ఒక్క రోగి ప్రాణాన్ని కాపాడినట్టే, మీ కుటుంబం కూడా 'రక్తదాత' కుటుంబంగా గుర్తించబడుతుంది వారిని అభినందించారు. కర్ర వేణుగోపాల్ ఈ రోజు 122 యూనిట్ ల రక్తం దాతల నుండి సేకరించామని తెలిపారు. సహకరించిన రక్త దాతలను, వారి కమిటీ సభ్యులందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కర్రి. బాలసుబ్రమణ్యం, గాలి అనిత, తాండూర్ సునీత, జి.నాగేంద్ర ప్రసాద్, నాగేశ్వర్ గుప్తా, ఎస్. పవన్, కర్ర.లక్ష్మీ ప్రసన్న,కే. లక్ష్మి, పి. పవన్, వినోద్, హరిబాబు మరియు జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, సలాది శంకర్, దాసరి వెంకట్, పాల్గొన్నారు.

## వజ్రోత్సవ కమిటీ సభ్యులు కు 25,000/- రూపాయల చెక్కు పంపిణీ తెల్ల హరికృష్ణ, కేవీ సాంబశివరావు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 27

క్రి. శే. శ్రీ కాపవరపు లక్ష్మీ పెరుమాళ్లు గారు మరియు క్రి.శే. శ్రీ కాపవరపు పుండరీకాక్షుడు (మాస్టర్) గారి గౌరవార్ధం వాళ్ళ పెద్ద అబ్బాయి కువైట్ దేశం లో నివాసం ఉంటున్న కె.వి మధుసూదనరావు (1989-90) బ్యాచ్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల జమీదగ్గుమిల్లి (కాపవరపు పుండరీకాక్షు శుద్ధి చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్) ద్వారా పాఠశాల వజ్రోత్సవ ?ఖర్చులు నిమిత్తం 12,500/- మరియు పాఠశాల భవిష్యత్తు అభివృద్ధి కార్యాచరణ ను అభినందిస్తూ ట్రస్ట్ కు మరో 12,500/- విరాళాలను ప్రకటించారు. కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని కే పి సి ఎడ్యుకేషనల్ మెమోరియల్ ఫౌండేషన్ ఇంచార్జ్ కేవీ సాంబశివరావు, ఏ వెంకటేశ్వరరావు వారి కార్యాలయంలో 25,000/- రూపాయల చెక్కు ను తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ చేతుల మీదుగా ట్రస్ట్ తరపున కాకర్ల.దుర్గా ప్రసాద్, కే సురేష్ కుమార్ కు అందజేయడం జరిగింది. పుండరీకాక్షుడు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటు, వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జడ్.పి.హెచ్.ఎస్ జమ్మిడాకుమిల్లి వజ్రోత్సవ కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర, కరీం, మనీ, మహేష్, రాజేష్, మధు పాల్గొన్నారు.

## పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 27

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు శేరిలింగంపల్లి ఇంచార్జ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గుడ్విల్ చౌరస్తా వద్ద మరియు సుభాష్ చంద్ర బోస్ కాలనీ వద్ద పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, రాములు గౌడ్, సురభి రమేష్ రావు, సమ్మద్, జూపల్లి జనార్దన్ రావు, శ్రీనివాస్, సాయి గౌడ్, వెంకట్, నాగేశ్వర్ రావు, మురళి గౌడ్, రాజు, శ్రీధర్ రావు, రాము, స్వామి, రమేష్, సురేష్, మల్లేష్, మహిళా నాయకురాళ్లు, విద్యార్థి నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## జల్పల్లిలో రెపరెపలాడిన గులాబీ జెండా -- ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

**- జల్‌పల్లిలో ఉత్సాహంగా.**

తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్27 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా జల్‌పల్లి సర్కిల్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ యంజాల జనార్ధన్ ఆధ్వర్యంలో గులాబీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాటా ్లడుతూ,నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా... 25 సంవత్స రాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న పునరంకిత సందర్భం ఇది అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ సాధారణ రాజకీయ పార్టీ కాదని,అది ఒక విప్లవం అని భావోద్వేగంగా అన్నారు. సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకల సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు,నాయకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సూరెడ్డి కృష్ణారెడ్డి, పోలేమోని నాగేష్ ముదిరాజ్,షేక్ అఫ్జల్,కొంగరి సుభాష్, నవపేట్ ఆంజనేయులు,గుండు నర్సింగ్,మతిన్ పటేల్,సూరెడ్డి గోపాల్ రెడ్డి,సూరెడ్డి సత్తి రెడ్డి,శేఖర్ గౌడ్,శ్రీధర్ గౌడ్,సూరెడ్డి వినయ్ రెడ్డి,యంజాల రవి,రాజు తదితరులతో పాటు సోషల్ మీడియా వారియర్ కాట్రగడ్డ వాసు బాబు,సోషల్ మీడియా ఇన్చార్జ్ సయ్యద్ అబ్బాస్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భారీ




సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎరుకల నాంచారమ్మ జాతరకు సంబంధించి బడ్జెట్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ వినతి పత్రం.



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

యాదాద్రి జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి, ఈనెల 29వ తేదీ నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిలయిపల్లి గ్రామంలో



నిర్వహించబడనున్న ఎరుకల నాంచారమ్మ జాతరకు సంబంధిం చి బడ్జెట్ విడుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతర ప్రాముఖ్య త,సంప్రదాయ విలువలు,స్థానిక ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను వివరించి,జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ సహ కారం అవసరమని కోరారు. జిల్లా కలెక్టర్ వినతిని సానుకూలం గా స్వీకరించి,సంబంధిత అధికా రులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూతాడి రాములు,జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్,రాంప ల్లి నరసింహ,రాయపురం మహేం దర్,కు తాడి సాయిలు,కావాడి ప్ర వీణ్ మానుపాటి ఉపేందర్,సంఘ నాయకులు,గ్రామ పెద్దలు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## PACS ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ శిగ నరేష్ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:

బీబీనగర్ మండలంలోని ముగ్ధం పల్లి గ్రామంలో PACS ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ శిగ నరేష్ గౌడ్, ాూజూ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి ప్రారంభించడం జరి గింది. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా పూర్తిగా కొనుగోలు చేపిస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు త లెత్తకుండా ధాన్యం కొనుగోలు కేం ద్రాలలో రైతులకు అమాలి కూలీ లకు కనీస మౌలిక వసతులు కల్పించామని అన్నారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతు ల ఖాతాల్లో 48 గంటలలోపే నేరు గా నగదు జమ అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి సహకారంతో రైతుల అకౌంట్లో డబ్బులు పడేటట్లు ఏర్పాటు చేశా మని తెలియజేయడం జరిగింది. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రైతులకు కాంటాల వద్ద 41 కిలోల ధాన్యం బస్తాలను తరువు లేకుం డా తాలు లేకుండా రైతులకు న ష్టం కలగకుండా చర్యలు చేపడు తు న్నామని అన్నారు సన్న వడ్ల కు 500 బోనస్ ల కూడా అందజే స్తున్నామని మాట చెప్పిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపా తంగా ఉంటుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే జిల్లా రెవెన్యూ కలెక్టర్ సివిల్ సప్లై అధికారుల చొరవతో ట్రాన్స్ పోర్ట్ లారీలను ఏర్పాటు చేయించి గోదాములకు ధాన్యాన్ని తరలిస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ాూజూవైస్ చైర్మ న్ గడ్డం బాలకృష్ణ డైరెక్టర్లు జిట్ట నర్సిరెడ్డి గ్రామ ఉపసర్పంచ్ శెట్టి సోనీ మల్లేష్ వార్డు మెంబర్లు ఎం జాల వెంకటేష్,మట్ట గోపి,ఎర్ర శేఖ ర్ రెడ్డి,ప్రసన్న,పాదం రాధిక, నర్సిం



# బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవి ర్భావ దినోత్సవ సందర్భం గా జెండా ఆవిష్కరణ.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావది నోత్సవ సందర్భంగా భువనగిరి పార్టీ జిల్లా కార్యాలయంలో,పార్టీ సీని యర్ ఉద్యమనాయకుడు శెట్టి బాలయ్యయాదవ్ ఆవిష్క రించారు. ఈకార్యక్రమంలో రైతు బంధుజిల్లా అధ్యక్షుడు కోల్పుల అమరేందర్ పట్టణ అధ్యక్షులు,ఏవి కిరణ్ కు మార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీని వాస్ రెడ్డి,కౌన్సిలర్లు,చెన్న స్వాతి మహేష్ చీమల రాజు,కౌన్సిలర్,అ జీముద్దీన్,మాజీమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,అబ్బగాని వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ,పార్టీ సీనియర్ నాయ కులు ఇట్టబోయిన గోపాల్, సిరి పంగా సుభాష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారస ప్రభుత్వం దేశానికి ఆదర్శం.

**- భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.**

**-- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**





**ఎల్బీనగర్,ఏప్రిల్ 27,తెహెల్కాన్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** భారత్ రాష్ట్ర సమితి (భారస) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడా డివిజన్ పరిధిలోని లిబర్టీ చౌరస్తా వద్ద తెరాస పార్టీ జెండా ఎగురవేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ స్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి ,నాయ కత్వం వల్ల తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని తెలిపారు. ప్రజల సంక్షేమం,రైతుల అభ్యున్నతి,అభివృద్ధి దిశగా భారస ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి,తిలక్ రావు,రాజశేఖరరెడ్డి,ఆడాల రమేష్,దయానంద్, రాకేష్ ఠాగూర్,జగన్నాద్ రెడ్డి,నర్సింహ గుప్తా,భాస్కర్ గంగపుత్ర, ఇంద్రాజీ,ఆశిష్,నాగేశ్వర్రావు,శ్రీధర్,ప్రకాష్,శ్రీకాంత్,చిత్రం సాయి,షఫీ,వెంకట్ రెడ్డి,రాజేందర్,ప్రసాద్,యశ్వంత్,రుద్ర శ్రీను,అనిల్,వెంకటేష్ గౌడ్,దిలీప్,అనూష,విజయ్ గౌడ్,దేవి, లక్ష్మి మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కెసిఆర్ దూరదృష్టితోనే తెలంగాణ సాధ్యం.

**- ఘణంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**





**ఎల్బీనగర్,నాగోల్,ఏప్రిల్ 27,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** బి.ఆర్.ఎస్ పార్టీ 26వ, ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పిలుపు మేరకు ఉద్యమ కారులు మరియు సీనియర్ నాయకులు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో జైపురి కాలనీ అంబేద్కర్ చౌరస్తా, శ్రీ సాయి నగర్ కాలనీ నాగార్జున స్కూల్ చౌరస్తా వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, ప్రశాంత్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, ఉద్యమ కారులు సతీష్ యాదవ్, దాస్ గౌడ్, బి.ఆర్.ఎస్, పార్టీ యువ నాయకుడ ంపోచంపల్లి రాజేందర్ రెడ్డి,వినయ్ కుమార్,శివ క్రిష్ణ, సుభాష్ గౌడ్,వరున్ గౌడ్ నాగోల్ మరియు జి యస్ ఐ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు మరియు బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజంలో మహిళ రక్షణకు మొదటి ప్రాధాన్యత.

**- పిట్టెలబస్తీ లో పోలీసుల ఆధ్వర్యంలో "ప్రజాపాలన" అవగాహన సదస్సు.**

**- డి.సి.పి,టీ.ఉషా రాణి సూచనలు.**





**ఎల్.బి.నగర్,ఏప్రిల్ 27,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** మల్కాజిగిరి పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం, మల్కాజిగిరి ఉమెన్ సేఫ్టీ డి.సి.పి,టీ.ఉషా రాణి సూచనల మేరకు మల్కాజిగిరి ఏ.హెచ్.టీ.యు. మరియు ఎల్.బి. నగర్ పి.ఎస్. వారి ఆధ్వర్యంలో,ఎల్.బి.నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో గల పిట్టెలబస్తీ లో ప్రజా పాలన అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఏ.హెచ్.టి.యు.యస్.ఐ.యండి. ఖలీల్ అహ్మద్, ఎల్.బి.నగర్,యస్.ఐ.సతీష్, ఐ.ఏ.యస్.ఐ.జి.రంగా రెడ్డి,మహిళా ఏ.యస్.ఐ.ఎన్. మీనా కుమారి, హెడ్ కానిస్టేబుల్ మురలి,ఎల్.బి.నగర్ పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ శంకరైయ్య మరియు ఎస్ పి.ఓ ప్రభాకర్ రావు వార్ల ఆధ్వర్యంలో కాలనీ ప్రజలకి అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది.ఈ సదస్సులో యస్.ఐ.యండి.ఖలీల్అహ్మద్ కాలనీ ప్రజలకి ఉద్దేశించి మాట్లాడుతూ లింగ వివక్ష్య గురించి మహిళలను మోసపూరితంగా లేదా బలవంతంగా అపహరించి బలవంతంగ వ్యభిచారం చేయించడం,చిన్నపిల్లల పై ఆగయిత్యలు బాలలను అమ్మడం, అమ్మి వారితో బిక్షాటన చేయించడం, బాలికలను వేధించడం, అవయవాల మార్పిడికి వీళ్ళను ఉపయోగించడం మరియు మహిళలకు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రత, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే డయల్-1930,ఉమెన్ హెల్ప్ లైన్-1091,181,చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100/112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు. ఈ సదస్సులో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.





**యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్.** కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 57అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను సంబంధిత అధికారులు పెం డింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 39,జిల్లా పంచాయతీ 5,చేనేత మరియు జౌళి 4,మున్సిపాలిటీ 2 ,శిశు సం క్షేమ2,జిల్లా వ్యవసాయ 2,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,హౌసింగ్, సర్వే ల్యాండ్ శాఖలకు ఒక్కటి చొప్పు న వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృ ద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడేవారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తాం : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్





**హైదరాబాద్:** ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడేవారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టంచేశారు. సభ్యత్వ నమోదులో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. లేదంటే ఉద్వాసన తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్న కేసీఆర్ పండిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఇప్పుడున్న స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్ఎస్ పక్షనేత సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తు చేశారు.రైతుల పరిస్థితి దిగజారిపోయింది : తెలంగాణ గురించి బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు.రాజీనామా చేయమంటే పారిపోయారు : సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ఇది ఒక చిల్లర ప్రభుత్వం, ఆ మాటలు ఏంటి? అని దుయ్యబట్టారు. తెలంగాణను కాంగ్రెస్ నాయకులు పెంటకుప్పగా మార్చారని మండిపడ్డారు.అన్ని కమిటీల రద్దు : బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలు రద్దు చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదులో సాధారణ సభ్యత్వానికి రూ.10 రుసుము, క్రియాశీల సభ్యత్వానికి రూ.50లుగా నిర్ణయించారు.రాష్ట్రంలో పండిన పంటలన్నీ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తీర్మానం చేసింది. మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. పండిన పంటలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. పంటల కొనుగోళ్లపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రైతులకు పూర్తి అండగా నిలవాలని చెప్పారు. సభ్యత్వం కోసం ప్రతి జిల్లాకు ఒక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించారు.

# హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం.. అంబర్‌పేట్ మహీంద్రా షోరూంలో మంటలు





**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అంబర్‌పేట్‌లో ఉన్న మహీంద్రా షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు రంగంలోకి దిగి మంటలు ఆర్పేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నగరంలో అగ్ని ప్రమాదాలు నగరవాసులను బెంబేలెత్తిస్తుండగా.. ఇవాళ మరో ఘోర ప్రమాదం జరిగింది. అంబర్‌పేట్ పరిధిలోని చే నెంబర్ జంక్షన్ వద్ద ఉన్న మహీంద్రా షోరూమ్‌లో మధ్యాహ్నం పూట ఒక్కసారిగా మంటలు భారీ ఎత్తున చెలరేగాయి. దీంతో షోరూంలో ఉన్న సిబ్బందితోపాటు.. స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురై.. అక్కడి నుంచి దూరంగా పారిపోయారు. మంటలు వేగంగా వ్యాపించడంతో.. మహీంద్రా షోరూమ్ నుంచి మంటలు భారీ ఎత్తున ఎగిసిపడటంతో పాటు ఆ ప్రాంతం మొత్తం దట్టంగా పొగ కమ్ముకుంది.ఆ అగ్ని ప్రమాద తీవ్రతను గమనించిన మహీంద్రా షోరూమ్ సిబ్బంది.. పక్కనే ఉన్న ప్రజలు.. భయం భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో షోరూమ్‌లో కార్లు, వాటి స్పేర్ పార్ట్స్, ఇతర విడిభాగాలు ఉండటంతో వేగంగా మంటలు విస్తరించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో వెంటనే షోరూం సిబ్బంది ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలోనే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.అదే సమయంలో ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో.. పక్కనే ఉన్న ఇతర షాపులు, బిల్డింగ్‌లకు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టారు. అయితే ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగింది అనడానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే మహీంద్రా షోరూంలో షార్ట్ సర్క్యూట్ జరగడం వల్లే ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఈ అగ్ని ప్రమాద ఘటనలో ఎంత ఆస్తి నష్టం జరిగింది, ఎవరికైనా గాయాలు అయ్యాయా అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మతం మానవత్వం



ఆ స్టేషన్లో రైలు ఆగినప్పుడు సమయం రాత్రి పది గంటలు కావస్తోంది. అప్పటికే రైలు గంట ఆలస్యమైంది. డిసెంబర్ నెల కావటంతో బాగా చలేస్తోంది. నేను ధరించిన స్వెట్టర్ చలిని పూర్తిగా అడ్డుకోలేక పోతోంది. నా భార్య భారతి చలికి తట్టుకోలేక స్వెట్టర్ పైన ఒక శాలువ కప్పుకొంది. మాకిద్దరికీ ఆకలేస్తోంది. భారతికి రైలు భోజనమంటే ఇష్టంలేదు. అందుకే రైలు దిగాక స్టేషన్‌కి దగ్గర్లో ఉన్న హోటల్‌కెళ్లి భోజనం చేద్దామని చెప్పింది. దానికి నేను ఒప్పుకొన్నాను. కానీ, రైలు ఇంత ఆలస్యంగా గమ్యం చేరుకుంటుందని మేం ఊహించనేలేదు.మేం రైలు దిగినప్పుడు ఆ స్టేషన్ మొత్తం నిర్మానుష్యంగా ఉంది. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. పైగా ప్లాట్‌ఫామ్ పైన కొన్ని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అది చూసి మాకు ఆశ్చర్యం కలిగింది.“ఏమండీ! ఇంత పెద్ద స్టేషన్లో ఒక్క మనిషి కూడా కనపడ్డం లేదు. మనం తప్ప ఇంకెవరూ రైలు దిగలేదు. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. కనీసం టీ అమ్మే వాళ్లుకూడా లేరు. నా మనసేదో కీడును శంకిస్తోంది” కంగారుగా అంది భారతి.“విషయమేమిటో తెలుసుకుందాం, పద” అంటూ నేను సూట్‌కేసు పట్టుకొని, స్టేషన్ మాస్టర్ గదివైపు వడివడిగా కదిలాను. భారతి నన్ను అనుసరించింది.స్టేషన్ మాస్టర్ గదిలో ఆయనతోపాటు ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు.“స్టేషన్లో జనమే లేరు.ఎందుకండీ?” ఆత్రంగా స్టేషన్‌మాస్టర్‌ని అడిగాను.ఆయన నావైపు ఆశ్చర్యంగా చూసి.. “మీకు ట్రైన్లో ఎవరూ చెప్పలేదా? నగరంలో గొడవలు జరుగుతున్నాయి. కర్ఫ్యూ విధించారు” అన్నాడాయన. “అలాగా! ఆ సంగతి మాకు తెలియదు. మేం చాలాదూరం నుంచి వస్తున్నాం. మేమొక స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులం. మత సామరస్యంపై రేపు ఇక్కడ జరగబోయే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చాం. ఆ సంస్థ ఆఫీసుకి ఫోన్ చేస్తే రెస్పాన్స్ లేదు. సెల్‌ఫోన్ కూడా స్విచ్చాఫ్ వస్తోంది. మీరు చెప్పేదాకా మాకు ఇక్కడి గొడవల గురించి

తెలియదు” అన్నాను.“ఈరోజు సాయంత్రం హఠాత్తుగా గొడవలు మొదలయ్యాయి. ఓచోట ఇద్దరు భిన్న మతాలకు చెందిన వ్యక్తుల మధ్య ఏదో విషయంలో చిన్న గొడవ జరిగింది. దాన్ని పెద్ద గొడవగా చిత్రించి ఇరువర్గాల వారు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దాంతో అది వైరల్‌గా మారి.. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రెండు వర్గాల్లోని అసాంఘిక శక్తులు ఇదే అవకాశంగా చెలరేగిపోయాయి. చీకటి పడ్డాక దుండగులు గుంపులు గుంపులుగా రోడ్ల పైకి వచ్చి కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. లూటీలు చేస్తున్నారు. వారిని కట్టడి చెయ్యటానికి నగరంలో తగినన్ని పోలీసు బలగాలు లేవు. ఈరోజు పక్క రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బందోబస్తు కోసం చాలామంది పోలీసుల్ని పంపారు. తెల్లవారేవరకు వారు తిరిగి వచ్చే అవకాశం లేదు. అందువల్ల రాత్రి మీరు సురక్షితమైన చోట తలదాచుకోవటం మంచిది” అన్నాడు స్టేషన్ మాస్టార్.“అంటే! రాత్రంతా మమ్మల్ని స్టేషన్లోనే ఉండమంటారా?” “ఇక్కడ ఉండటం కూడా మంచిది కాదు. ఇక్కడ కూడా పోలీసుల సంఖ్య తక్కువగా ఉంది. అరగంట క్రితమే ఓ అల్లరి మూక దాడి చేసింది. ప్రచి ఇరువర్గాల వారు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దాంతో అది వైరల్‌గా మారి.. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. రెండు వర్గాల్లోని అసాంఘిక శక్తులు ఇదే అవకాశంగా చెలరేగిపోయాయి. చీకటి పడ్డాక దుండగులు గుంపులు గుంపులుగా రోడ్ల పైకి వచ్చి కనిపించిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. లూటీలు చేస్తున్నారు. వారిని కట్టడి చెయ్యటానికి నగరంలో తగినన్ని పోలీసు బలగాలు లేవు. ఈరోజు పక్క రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బందోబస్తు కోసయాణీకులు భయంతో పారిపోయారు. అందువల్ల స్టేషన్‌కి దగ్గర్లో మీకు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వారి ఇంటికెళ్లండి” అన్నాడాయన.“కానీ, మేం ఈ ఊరికి కొత్త. ఇక్కడ మాకు తెలిసిన వారు ఎవరూ లేరు. మా సంస్థ వారు ఇక్కడి రాజశ్రీ హోటల్లో మా కోసం ఒక గది బుక్ చేశారు. మమ్మల్ని ఎలాగైనా ఆ హోటల్ వరకు చేర్చండి, చాలు”అభ్యర్థిస్తూ అన్నాను.“రాజశ్రీ హోటల్ స్టేషన్‌కి దగ్గరే. ఇక్కడి నుంచి సూటిగా వెళితే తొలి చౌరస్తా దాటాక రెండో చౌరస్తాలోనే ఆ హోటల్ ఉంది. నడుచుకుంటూ వెళ్లినా పదిహేను నిమిషాల్లో అక్కడికి చేరుకోవచ్చు. ఒక పోలీసును మీకు తోడుగా పంపిస్తాను. మిమ్మల్ని మొదటి చౌరస్తా దాటించి తిరిగొస్తాడు. అక్కడి నుంచి ఐదారు నిమిషాల్లో మీరు ఆ హోటల్‌కి చేరుకోవచ్చు” అంటూ ఆయన ఓ పోలీసుకు సైగ చేశాడు ఆ పోలీసు ముందుకు కదలగానే మేం అతన్నిఅనుసరించాం.ముగ్గురం స్టేషన్లోంచి బయటికి వచ్చాం. స్టేషన్ ముందు రోడ్డు నిర్మానుష్యంగా ఉంది. బయట మరింత చలిగా ఉంది. ఇప్పుడు చలి కన్నా భయం మమ్మల్ని వణికిస్తోంది. పోలీసు ముందు నడుస్తుంటే మేం వడివడిగా అతని వెనక నడవసాగాం.నాపేరు అశోక్. నా భార్య భారతి. మేం మా ఊర్లో లెక్చరర్లుగా పని చేస్తున్నాం. మాది ప్రేమ వివాహం. మేం కులమతాల కన్నా మానవత్వానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తాం. మానవ సేవయే మాధవ సేవ అని నమ్ముతాం. పెళ్లికి ముందు నుంచే మేం సంఘసేవ చేసేవాళ్లం. ఈ సేవా భావమే మమ్మల్ని ఒక్కటి చేసింది. మాకు పుట్టే పిల్లల్ని కూడా మాలాగే ఆదర్శవంతులు చెయ్యాలని అనుకున్నాం. కానీ, మా పెళ్లయి పదేళ్లు గడిచినా మాకు పిల్లలు పుట్టలేదు. అయినా మేం నిరుత్సాహపడలేదు. తరచుగా అనాథాశ్రమాలకు వెళ్లి అక్కడి అనాథల్నే మా సంతానంగా భావించి వారికి చేతనైన సాయం చేస్తూ, వారితో సరదాగా గడుపుతూ పిల్లలు లేని లోటును తీర్చుకుంటున్నాం. మా సేవను గుర్తించి కొన్ని స్వచ్ఛంద సంస్థల వారు తమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవటానికి మమ్మల్ని ఆహ్వానిస్తుంటారు. అదే క్రమంలో రేపు మత సామరస్యంపై ఇక్కడ జరగబోయే ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి మేం ఇక్కడికొచ్చాం. కానీ, మేమీ నగరంలో అడుగు పెట్టకముందే ఇక్కడ మత కలహాలు చెలరేగి అనుభవపూర్వకంగా బోధపడింది.మేం పది నిమిషాలు నడిచాక మొదటి చౌరస్తా వచ్చింది. అక్కడ వీధి దీపాలు సరిగ్గా వెలగటం లేదు. అయితే అక్కడి నుంచి కొద్ది దూరంలో రెండో మాకు వీడ్కోలు చెప్పి వెనుదిరిగి వెళ్లిపోయాడు.మేం వేగంగా రెండో చౌరస్తా వైపు కదిలాం. అయితే మేం రెండు నిమిషాలు నడిచామో లేదో రెండో చౌరస్తాలోకి పక్కరోడ్డులోంచి ఓ పెద్ద అల్లరి మూక రావటం కన్పించింది. వారు పెద్దగా కేకలు వేస్తూ వీధి దీపాలు పగులగొడుతూ మేమున్న దిశలోనే రావటం చూసి మేం హడలిపోయాం. అంత చలిలోనూ భయం వల్ల మాకు వైపు కదిలాం.కానీ, అప్పుడే మొదటి చౌరస్తాలో కూడా పక్క రోడ్డులోంచి మరో అల్లరిమూక ప్రవేశించింది. వారు కూడా గట్టిగా కేకలేస్తూ మేమున్న రోడ్డులోకే మళ్లటం చూసి మేం భయంతో వణికిపోయాం. ముందు నుయ్యి వెనక గొయ్యి లాంటి పరిస్థితి మాది. మా మెదడు భయంతో మొద్దుబారింది. ఏం చెయ్యాలో పాలుపోలేదు.మేం ఉన్న చోట వీధి దీపాలు లేకపోవటం వల్ల ఆ అల్లరి మూకలకు మేం కనపడలేదు. కానీ, ఇంకాసేపట్లో వారి దృష్టిలో పడతాం. ఆలోగా మేం తప్పించుకోవాలి అనుకుంటూ అటూఇటూ చూశాం. రోడ్డుకు ఇరువైపులా అన్నీ మూసేసిన అంగళ్లే కన్పించాయి. తప్పించుకోవటానికి చిన్న సందు కూడా కనపడలేదు. అయితే ఆ అంగళ్ల మధ్య ఓ చిన్న ఇల్లు కన్పించింది. వెంటనే ఇద్దరం ఆ ఇంటి దగ్గరికి పరిగెత్తాం. నేను ఇంటి తలుపు తడుతూ..“ప్లీజ్! తలుపు తెరవండి” అని అరిచాను.కొద్దిక్షణాల తర్వాత ఇంట్లో లైటు వెలిగింది. తలుపు పక్కన గల కిటికీ తెరచుకుంది. ఓవ్యక్తి మమ్మల్ని తేరిపార చూస్తూ..“కౌన్?” అనడిగాడు.నేను జవాబు చెప్పబోయి కిటికీలోంచి లోపల గోడకు తగిలించి ఉన్న మక్కా, మదీన ఫొటో చూసి.. ఎందుకైనా మంచిదని ఉర్దూలో మాట్లాడాను.“సార్! మాది ఈ ఊరు కాదు. మేం ఇప్పుడే రైలు దిగి వస్తున్నాం. ఇక్కడ గొడవలు జరుగుతున్న సంగతి మాకు తెలీదు. ఇప్పుడు మేం రెండు అల్లరి మూకల మధ్య ఇరుక్కున్నాం. మీ ఇంట్లోకి రానిస్తే కాసేపు ఇక్కడ తల దాచుకుంటాం. ఆ అల్లరిమూకలు వెళ్లిపోగానే మేం కూడా వెళ్లిపోతాం” అన్నాను.

# రంగారెడ్డి జిల్లాలో ప్రజావాణి కార్యక్రమం -- 65 అర్జీలు నమోదు.





**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్27 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**
రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన 21,ఇతర శాఖలకు చెందిన 44 దరఖాస్తులు అందగా,మొత్తం 65 ఫిర్యాదులు నమోదు అయ్యాయి.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనాభా గణన--2027 ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని,ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు సర్వే నిర్వహణలో భాగంగా ఇంటికి వచ్చే సిబ్బందికి ఆ వివరాలను తెలియజేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సెన్సస్ ఇన్‌చార్జి అధికారి శిరీష పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గణన ప్రక్రియపై వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి (రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్), జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో పాటు వివిధ శాఖల పాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు -- ప్రజల్లో నమ్మకం కల్పించాలి: అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్27 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**
రంగారెడ్డి జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత లేదని ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సేల్స్ ఆఫీసర్లకు సూచించారు.సోమవారం జిల్లాలో కొన్ని పెట్రోల్ బంకుల్లో తాత్కాలిక కొరత పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,ఆయిల్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు,పౌరసరఫరాల శాఖ అధికారులు,పెట్రోల్ బంక్ డీలర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొద్దిమంది వినియోగదారులకు అధిక మొత్తంలో ఇంధనం విక్రయాలు జరగకుండా సేల్స్ ఆఫీసర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందరూ సాధారణ విధానంలో రోజువారీ అవసరాల మేరకు మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని,అనవసరంగా ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వల్ల ప్రమాదాలకు దారితీసే అవకాశముందని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో పరిస్థితి మెరుగుపడాలంటే ఆయిల్ కంపెనీలు సరఫరాను పెంచాల్సిన అవసరం ఉందని,అదే సమయంలో పెట్రోల్ బంకుల్లో ఒక్కో వినియోగదారునికి అధిక పరిమితిలో విక్రయాలు నియంత్రించాలని తెలిపారు.వినియోగదారులు కూడా అనవసర భయాందోళనలకు లోనై అధికంగా కొనుగోలు చేయకుండా సహకరించాలని కోరారు.ఆయిల్ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలు భయంతో ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడం వల్లే కృత్రిమ కొరత ఏర్పడిందని తెలిపారు.పెట్రోల్ బంక్ యజమానులు కూడా సరఫరా కొంత పెరిగితే సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అభిప్రాయపడ్డారు.

# ఆర్టీసీ డిమాండ్లపై చర్చలకు వేళ ఎప్పుడు? ఎండీ నాగిరెడ్డిని కలిసిన జేఏసీ నేతలు.





**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్27 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:**
మహేశ్వరం:సోమవారం రోజు ఆర్టీసీ సమ్మె డిమాండ్లలో భాగంగా మూడు ప్రధాన అంశాలు---ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం,11% పిట్‌మెంట్,యూనియన్ల పునరుద్ధరణ---పై ఉపముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన చర్చల ద్వారా కొంతమేర పరిష్కారం లభించిన నేపథ్యంలో,మిగిలిన డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలకు సమయం కేటాయించాలని జేఏసీ నాయకులు ఎండీ నాగిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్,ఈయూ జనరల్ సెక్రటరీ ఈదురు వెంకన్న ఎండీ నాగిరెడ్డిని సన్మానించి స్వీట్లు తినిపించారు.అదేవిధంగా సమ్మె సమయంలో అమరుడైన నర్సంపేట డిపో డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు కార్మికుల జీతాల నుంచి రూ.200 చొప్పున కోత విధించాలని కోరారు.అలాగే వారి కుమారుడికి ఉద్యోగం కల్పించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు సమ్మె జరిగిన మూడు రోజులను పనిదినాలుగా పరిగణించి వేతనాలు చెల్లించాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం డిపో తరఫున జేఏసీ చైర్మన్ శంకర్ నాయక్,వైస్ చైర్మన్ పెంటేష్,కన్వీనర్ అక్తర్ పాషా,జితేందర్,జయేందర్, కృష్ణ గౌడ్, కుమార్ గౌడ్,షరీఫ్ ఖాన్,బాలరాజ్,వెంకటేష్,గిరి,జగన్, సుధాకర్,ఆర్పి నాయక్,రాఘవేందర్, లోకేశ్వర్,రమేష్,రూప్ సింగ్ తదితరులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

# 29న ఖైరతాబాద్‌లో ఘనంగా ‘హోమియో ఫెస్ట్’

**-హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణఆధ్వర్యంలో.**

**- డా. శామ్యూల్ హానిమన్ 271వ జయంతి వేడుకలు**




**హైదరాబాద్ : ఏప్రిల్ 27 .**
హోమియోపతి వైద్య పితామహుడు డా. శామ్యూల్ హానిమన్ 271వ జయంతిని పురస్కరించుకుని, హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్.ఎం.ఎ.టి) ఆధ్వర్యంలో ‘హోమియో ఫెస్ట్’ ఈ నెల 29న ఖైరతాబాద్‌లోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు తెలిపారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్.వి. సుబ్రహ్మణ్యం, తెలంగాణ ప్రభుత్వ పవర్ ఉ ఎనర్జీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.హోమియో ఫెస్ట్‌లో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి హోమియోపతిక్ గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్, ప్రాక్టీషనర్ల కోసం సైంటిఫిక్ సెషన్స్, పోస్టర్ ప్రెజెంటేషన్స్, స్లోగన్, మెమ్, రీల్స్, క్విజ్, లైవ్ స్కిట్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా యువ వైద్యులల్లో సృజనాత్మకత, క్లినికల్ నైపుణ్యాలు, వైద్య విజ్ఞానం పెంపొందుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత హోమియో వైద్యుడు డా. ఎన్. రామయ్య స్మారక ఉపన్యాసం నిర్వహించబడనుండగా, కర్ణాటకకు చెందిన సీనియర్ వెటర్నరీ డాక్టర్ డా. పి.కె. నిజలింగప్ప ‘వెటర్నరీ హోమియో వైద్యం’పై ప్రసంగించనున్నారు.ఇదే సందర్భంలో కిమ్స్ హాస్పిటల్ విద్యా విభాగం సహకారంతో హెచ్.ఎం.ఎ.టి ఆధ్వర్యంలో నిర్వహించే ‘క్లినికల్ అబ్జర్వర్‌షిప్ కోర్స్’ను కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డా. బి. భాస్కర్ రావు ఆవిష్కరించి ప్రారంభించనున్నారు. ఐసిఆర్‌హెచ్ క్లినికల్ డైరెక్టర్ డా. వేణుగోపాల్ గౌరి, కిమ్స్ స్కిల్ ట్రైరో విభాగానికి చెందిన సయ్యద్, కృష్ణ స్వరూప్‌లు కోర్స్ వివరాలు వెల్లడించారు.హోమియో ఫెస్ట్ ముగింపు వేడుకకు భారత ప్రభుత్వ మాజీ కేంద్ర మంత్రి డా. సముద్రాల వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఇదే సందర్భంగా రాష్ట్రంలోని అన్ని హోమియో వైద్య కళాశాలల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్‌ను సత్కరించనున్నట్లు ఉపాధ్యక్షుడు డా. మధు వారణాసి తెలిపారు.ఈ కార్యక్రమానికి జిమ్స్ హోమియోపతి వైద్య కళాశాల స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. కార్యక్రమంలో డా. రామయ్య స్మారక ఉపన్యాసం స్పాన్సర్ డా. రఘురాం, మెంబర్ డా. కల్పనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధోనీ లేకుంటే చెన్నై సూపర్ కింగ్స్ ఉత్త జట్టేనా.. శాంసన్‌కు కెప్టెన్సీ తథ్యమా..

ఐపీఎల్ ప్రతి సీజన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగే చెన్నై సూపర్ కింగ్స్ పేలవమైన ఆటతో అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. బ్యాటింగ్‌లో, బౌలింగ్‌లో నిరాశపరుస్తున్న చెన్నై ఆట చూసిన వాళ్లంతా 'అసలు ఆడుతున్నది ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన జట్టేనా? అని నిర్ఘాంత పోతున్నారు. మహేంద్ర సింగ్ ధోనీ లేకుంటే సీఎస్కే ఉత్త జట్టేనా అని చాలామంది వాపోతున్నారు. వరల్డ్ క్లాస్ ఆటగాళ్లున్నా పసుపు దళం తడబడుతుంటే చూడలేక పోతున్నారు చెన్నై ఎక్కడ లయ తప్పింది? అనేది ఫ్యాన్స్‌కు మింగుడుపడడం లేదు. అంతేకాదు రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో సంజూ శాంసన్‌కు కెప్టెన్సీ అప్పగిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి.

పంతొమ్మిదో సీజన్‌లో ఎంఎస్ ధోనీ గైర్హాజరీలో చెన్నై సూపర్ కింగ్స్ ఆట అధ్వాన్నంగా మారింది. స్టార్లు ఆటగాళ్లు లేకున్నా కుర్రాళ్లతో నిండిన చెన్నైని 2023లో విజేతగా నిలిపిన ధోనీ వారసత్వాన్ని కొనసాగించడంలో రుతు రాజ్ గైక్వాడ్ దారుణంగా విఫలమవుతున్నాడు. గాయం నుంచి కోలుకుంటున్న పెద్దన్నలాంటి ధోనీ ఈ సీజన్‌లో ఆడడంపై స్పష్టత లేదు. ఇటు చూస్తే.. నాయకుడిగా జట్టును ముందుండి నడపాల్సిన గైక్వాడ్ బ్యాటింగ్‌లో తేలిపోతూ జట్టుకు భారంగా మారాడు. 8 మ్యాచుల్లో వరసగా 6, 28, 7, 15, 7 పరుగులకే ఔటైన గైక్వాడ్ ఒకేఒక అర్ధ శతకంతో కలిపి 178 రన్స్ కొట్టాడు. దాంతో, రెండు శతకాలతో మెరిసిన శాంసన్‌కు కెప్టెన్సీ ఇవ్వాలని పలువురు మాజీలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.స్టార్లున్నా.. ఆట సున్నా..ఈమధ్యే సొంతగడ్డపై ప్రపంచ కప్ గెలుపొందిన జట్టులోని సంజూ శాంసన్, శివం దూబే, భారత్‌కు అండర్-19 వరల్డ్‌కప్ అందించిన ఆయుశ్ మాత్రే వంటి స్టార్లు ఉన్నప్పటికీ చెన్నై నిరాశపరుస్తోంది. స్క్వాడ్ పరంగా కాగితం మీద బలంగానే ఉంది. కానీ, మైదానంలో మాత్రం శాంసన్ మినహా అందరూ చేతులెత్తేస్తున్నారు. గత సీజన్‌లో రెచ్చిపోయిన శివం దూబే ఈసారి ఘోరంగా ఆడుతున్నాడు. టీ20 సంచలనం డెవాల్డ్ బ్రెవిస్(5 మ్యాచుల్లో 64 రన్స్) సైతం స్వల్ప స్కోర్లకే వెనుదిం ాగుతున్నాడు. సర్ఫారాజ్ ఖాన్ దంచేస్తున్నా అతడికి అండగా నిలిచేవారు లేరు.సీజన్ ఆరంభానికి ముందే పేసర్ నాథన్ ఎల్లిస్.. టోర్నీ మధ్యలో సీనియర్ పేసర్ ఖలీల్ అహ్మద్, ఆయుశ్ మాత్రే గాయంతో వైదొలగడం చెన్నైకి పెద్ద దెబ్బ. ఇదిలా ఉంటే.. మినీ వేలంలో కార్తిక్ శర్మ, ఉర్విల్ పటేల్ వంటి కుర్రాళ్లను భారీ ధరకు కొన్న చెన్నై ఫ్రాంచైజీ వారిని సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు. బౌలింగ్ యూనిట్‌లో అన్షుల్ కాంభోజ్, అకీల్ హొసేన్, నూర్ అహ్మద్‌లు మాత్రమే రాణిస్తున్నారు. ప్రపంచకప్‌లో బంతితోనూ మెరిసిన దూబేతో గైక్వాడ్ బౌలింగ్ చేయించకపోవడం కూడా చెన్నై విజయాలపై ప్రభావం చూపుతోంది.పంతొమ్మిదో సీజన్‌లో ఇలా..మార్చి 30న తొలి పోరులో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 8 వికెట్ల తేడాతో ఓడిని చెన్నై సూపర్ కింగ్స్‌ను .. ఆపై పంజాబ్ కింగ్స్ దెబ్బ కొట్టింది. ఆర్సీబీ పాలైంది.



# కేకేఆర్ బ్యాటర్ రఘువంశీకి భారీ ఫైన్, డీమెరిట్ పాయింట్

**లక్నో:** కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీ భారీ జరిమానా పడింది. లక్నోతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో అతను ఫీల్డింగ్‌కు అడ్డుపడినట్లు తేలింది. ఆ మ్యాచ్ 5వ ఓవర్‌లో మిడాన్ దిశగా బంతిని కొట్టి పరుగు కోసం వెళ్లాడు. అయితే నాన్‌స్ట్రయికర్ అతన్ని తిప్పి పంపాడు. ఆ క్రమంలో వికెట్ల వైపు పరుగెత్తిన రఘువంశీ.. ఫీల్డర్ బంతిని త్రో చేస్తున్న దిశలో పరుగెత్తాడు. దీంతో థార్డ్ అంపైర్ కేకేఆర్ బ్యాటర్‌ను ఔట్‌గా ప్రకటించాడు. ఫీల్డింగ్‌కు అడ్డుపడినట్లుగా పేర్కొన్నారు. అయితే మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా విధించారు. రఘువంశీకి ఓ డీమెరిట్ పాయింట్ కూడా జతకలిసింది.ఈ ఏడాది ఐపీఎల్‌లో ఈ రకంగా ఔటైన తొలి ప్లేయర్ రఘువంశీ. ఐపీఎల్ లెవల్ 1 నేరంగా పరిగణించారు. ఆటగాళ్ల ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ఉల్లంఘించినట్లు ఐపీఎల్ ఓ ప్రకటనలో చెప్పింది. ఔటై వెను రిగి వెళ్తున్న సమయంలో.. రఘువంశీ బౌండరీ రోప్‌ను తన బ్యాట్‌తో బలంగా కొట్టాడు. ఆ తర్వాత అతను తన హెల్మెట్ తీసి కోపంతో డగౌట్ వైపు విసిరేశాడు. ఫీల్డర్‌కు అడ్డుపడడమే కాకుండా, అనుచితంగా ప్రవర్తించినందుకు రఘువంశీకి ఫైన్ వేశారు. నేరాన్ని అంగీకరించిన రఘువంశీ .. మ్యాచ్ రిఫరీ విధించిన ఆంక్షలును కూడా ఆమోదించాడు.





# ఒరాకిల్‌లో 20 వేల మంది లేఆఫ్.. ఏఐ దెబ్బకు సీనియర్లూ విలవిల



దిగ్గజ టెకీ కంపెనీ ఒరాకిల్ కూడా లేఆఫ్స్ ప్రకటించింది. సుమారు 20 వేల మంది ఆ కంపెనీలో ఉద్యోగాలు కోల్పోనున్నారు. సోమవారం ఆ కంపెనీ ఈ ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా 20 నుంచి 30 వేల మందిని తొలగించే అవకాశాలు ఉన్నట్లు చెప్పింది. ఇవాళ ఉదయం పంపిన ఈ-మెయిల్స్ ద్వారా ఈ విషయాన్ని ఉద్యోగులకు చేరవేశారు. అమెరికా, ఇండియా, కెనడా, లాటిన్ దేశాల్లో ఉన్న ఒరాకిల్ కంపెనీ ఉద్యోగులపై భారీ వేటు పడనున్నది. ఒరాకిల్ కంపెనీలో పనిచేస్తున్న సీనియర్లను కూడా తొలగిస్తున్నారు. 33 ఏళ్లుగా ఒరాకిల్ లో చేసిన సీనియర్ సెక్యూర్టీ ప్రొఫెషనల్ నీనా లివస్ కూడా తన ఉద్యోగాన్ని కోల్పోనున్నారు.30 వేల మంది లేఆఫ్స్‌లో తాను కూడా ఉండబోనున్నట్లు ఆమె తన లింక్డిన్ ప్రొఫైల్‌లో రాశారు. తమ కంపెనీ తీసుకున్న నిర్ణయం షాకింగ్‌గా ఉన్నట్లు ఆమె చెప్పింది. కృత్రిమ మేధ ప్రభావం సీనియర్ల ఉద్యోగులపై పడుతున్నట్లు ఆమె తన పోస్టులో అభిప్రాయపడ్డారు. 1990లో లివస్ ఆ కంపెనీలో చేరారు. డేటాబేస్, సెక్యూర్టీ ప్లాట్‌ఫామ్‌లపై ఆమె పనిచేశారు. ఇటీవల సెక్యూర్టీ అలర్ట్ మేనేజర్‌గా చేశారు. ఇంజినీరింగ్ , సెక్యూర్టీ టీమ్‌లతోనూ ఆమె పనిచేశారు. ఒరాకిల్ కంపెనీలో ప్రిన్సిపల్ ఎథికల్ హ్యాకర్, ప్రిన్సిపల్ సెక్యూర్టీ అనలిస్టుగా లివస్ చేశారు.సీనియర్ ఉద్యోగులను టార్గెట్ చేసినట్లు భావిస్తున్నానని ఆమె తన పోస్టులో తెలిపారు. లేఆఫ్స్‌లో సంఖ్య కన్నా.. సీనియర్ల తొలగింపు ప్రశ్నార్థకంగా మారింది. సుదీర్ఘకాలం కంపెనీలో పనిచేస్తున్నవారు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై ప్రభావం పడడం శోచనీయంగా మారింది. ఇటీవల మెటా, మైక్రోసాఫ్ట్, డిస్నీ, ఏఎస్ఎంఎ కంపెనీలు కూడా లేఆఫ్స్ ప్రకటించాయి. మెటా, మైక్రోసాఫ్ట్ కంపెనీలు గత వారంలో 20 వేల ఉద్యోగులను తొలగి ంచాయి.ప్రస్తుత దశలో చాలా వరకు కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. పనివిధానాలను ఆటోమేట్ చేయడంలో కంపెనీలు నిమగ్నమయ్యాయి. వర్కింగ్ టీమ్స్‌ను పునర్ నిర్మిస్తున్నారు. అయితే అధిక సామర్థ్యం, తక్కువ ఇన్‌పుట్, ఎక్కువ లాభాలు అన్న రీతిలో కంపెనీలు పనిచేస్తున్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. లాభాలపై ఆలోచిస్తున్నాయి.

# 15 ఏళ్ల క్రితం నాటి ధోనీ రికార్డును బ్రేక్ చేసిన రింకూ సింగ్

లక్నో సూపర్ గెయింట్స్‌తో ఆదివారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో.. కోల్‌కతా నైట్ రైడర్స్ సూపర్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. తొలుత ఆ రెండు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ టైకాగా, ఆ తర్వాత సూపర్ ఓవర్‌లో కోల్‌కతా మెరిసింది. ఈ మ్యాచ్‌లో కోల్‌కతా బ్యాటర్ రింకూ సింగ్ అద్భుతంగా రాణించాడు. ఈ క్రమంలో అతను ఓ అరుదైన రికార్డును బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌లో రింకూ సింగ్ 51 బంతుల్లో 83 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. అయితే ఆరవ నెంబర్ బ్యాటర్‌గా బరిలోకి దిగిన రింకూ సింగ్ చాలా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక రన్స్ చేసిన ఆరో నెంబర్ బ్యాటర్‌గా రింకూ నిలిచాడు. గతంలో చెన్నై ప్లేయర్ ఎంఎస్ ధోనీ పేరిట ఆ రికార్డు ఉన్నది. 2011 ఐపీఎల్ సీజన్‌లో ధోనీ ఆర్సీబీతో మ్యాచ్‌లో ఆరో నెంబర్ బ్యాటర్‌గా బరిలోకి దిగి 40 బంతుల్లో 70 రన్స్ స్కోరు చేశాడు. ఇప్పుడు అత్యధిక రన్స్ స్కోరు చేసిన ఆరో నెంబర్ బ్యాటర్‌గా రింకూ హిస్టరీ క్రియేట్ చేయడం విశేషం.ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య లక్నోలో జరిగిన లోస్కోరింగ్ థ్రిల్లర్ అభిమానులను అలరించింది. ఇరుజట్ల స్కోర్లు సమం కావడంతో ఈ సీజన్‌లో జరిగిన తొలి సూపర్ ఓవర్‌లో కోల్‌కతానే విజయం వరించింది. కేకేఆర్ నిర్దేశించిన 156 పరుగుల స్వల్ప ఛేదనలో లక్నో సైతం నిర్ణీత ఓవర్లలో అంతే స్కోరు (155/8) చేయడంతో మ్యాచ్ టై అయింది. సూపర్ ఓవర్‌లో లక్నో.. నరైన్ మాయ చేయడంతో ఒక్కటంటే ఒక్కటే పరుగు చేసింది. రింకూ తొలి బంతికే ఫోర్ బాది కోల్‌కతాకు రెండో విజయాన్ని అందించాడు. మొదట మోహ్సిన్ ఖాన్ (5/23) పేస్‌కు దాసోహమైన కేకేఆర్.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 155 రన్స్ చేసింది. ప్రధాన బ్యాటర్లంతా నిరాశపరిచినా లోయరార్డర్‌లో రింకూ సింగ్ (51 బంతుల్లో 83 నాటౌట్, 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) పోరాడి ఆ జట్టును పోటీలో నిలిపాడు.



## బంగారం ధరలు

manepally Jewellers Pvt. Ltd.®
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play | App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,53,710 | 10gms |
| 22 kt | ₹ | 1,40,900 | 10gms |
| SILVER | ₹ | 2,60,000 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888

# 'ఫొటోకు రూ.100 తీసుకుంటా'.. అభిమానులపై ఫ్రాంక్ చేసిన వైభవ్..

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో వీరకొట్టుడుతో వైరలవుతున్న వైభవ్ సూర్యవంశీ ఆటకు సలాం కొడుతున్నారంతా. ప్రపంచస్థాయి బౌలర్లకు చుక్కలు చూపిస్తున్న ఈ కుర్రాడు ఎక్కడ కనపడినా సెల్ఫీ ప్లీజ్.. ఒక్క ఫొటో అని అభిమానులు గుమికూడుతున్నారు. పదిహేనేళ్లున్న వైభవ్ తన వయసుకు తగ్గ అల్లరితో ఆశ్చర్యపరుస్తున్నాడు. అందులో భాగంగానే తనతో ఫొటో దిగేందుకు వచ్చిన వాళ్లతో నేను రూ. 00 తీసుకుంటా అని ఈ చిచ్చరపిడుగు చెప్పాడు.రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని విమానాశ్రయంలో ఇద్దరు చిన్నారులు ఫొటో అడిగారు. అందుకు అతడు 'బ్రదర్ నేను ఫొటోకు డబ్బులు తీసుకుంటా. నేను నిజయతీగానే చెబుతున్నా. నేను వంద రూపాయలు తీసుకుంటా' అని వారితో చెప్పాడు. అతడలా పైసలు తీసుకుంటా అనేసరికి ఆ చిన్నారులు షాకయ్యారు. వెంటనే తమ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి రూ.200 తీసుకొచ్చి.. వైభవ్‌కు ఇవ్వబోయారు.అయితే.. తనకు డబ్బులు వద్దని, ఆటపట్టించేందుకు తాను అలా చెప్పానని అన్నాడు. ఆ తర్వాత ఫొటో దిగి వారిని సంతోషపరిచాడీ ఐపీఎల్ స్టార్. రాజస్థాన్ యాజమాన్యం ఎక్స్‌లో ఈ వీడియోను పోస్ట్ చేసింది. ప్రస్తుతం నెట్టింట వైరలవుతున్న ఈ వీడియో చూసినవాళ్లంతా 'క్రికె ట్‌లో స్టార్‌గా అవతరించిన వైభవ్‌లో కుర్ర చేష్టలు పోలేదు' అని ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. పంతొమ్మిదో సీజన్‌లో 36 బంతుల్లోనే వేగవంతమైన శతకంతో రికార్డు నెలకొల్పాడు వైభవ్ సూర్యవంశీ. ఎనిమిది మ్యాచుల్లో ఈ విధ్వంసక ఆటగాడు 234.87 స్ట్రయిక్ రేటేతో 357 రన్స్ కొట్టాడు.

భారత క్రికెట్‌లో శరవేగంగా దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ ఆటకు రికార్డులు బద్దలవుతున్నాయి. ఈ ఏడాది అండర్-19 వరల్డ్ కప్‌లో భారీ శతకంతో టీమిండియాను గెలిపించిన వైభవ్.. ఐపీఎల్‌లో రెండో శతకం బాదేశాడు. పంతొమ్మిదో సీజన్‌లో బుమ్రా, సిరాజ్, కమిన్స్ లాంటి తోపు బౌలర్లను ఉతికేస్తున్న ఈ చిచ్చరపిడుగు 36 బంతుల్లో వంద కొట్టేశాడు. జైపూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ ఐపీఎల్‌లో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు.



# భారత షట్లర్ల దూకుడు.. క్వార్టర్ ఫైనల్లో భారత్..

థామస్ కప్‌లో భారత్ షట్లర్లు అదరగొట్టారు. పురుషుల సింగిల్స్‌లో ఆయుశ్ శెట్టి డబుల్స్‌లో సాత్విక్ -- చిరాగ్ ద్వయం చెలరేగడంతో ఆస్ట్రేలియాపై భారత జట్టు ఘన విజయం సాధించింది. సోమవారం సెకండ్ గ్రూప్ ఏ టై మ్యాచ్‌లో ఆసీస్‌ను 5-0తో మట్టికరిపించి క్వార్టర్ ఫైనల్లో అడుగు పెట్టింది. ప్రస్తుతం గ్రూప్ ఏ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతున్న భారత్ తర్వాతి మ్యాచ్‌లో చైనాను ఢీకొట్టనుంది.ఇటీవల సూపర్ ఫామ్‌లో ఉన్న యువకెరటం ఆయుశ్ శెట్టి వరస సెట్లలో శ్రేయ్ ధాండ్‌ను చిత్తు చేశాడు. ప్రత్యర్థిని వణికించిన ఆయుశ్ 21-8, 21-6తో గెలుపొందడంతో భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. అనంతరం డబుల్స్‌లో సాత్విక్ చిరాగ్‌లు 21-14, 21-16తో రిజ్కీ హిదాయత్, జాక్ యూను చిత్తు చేశారు. ప్రణయ్ సైతం జోరు చూపిస్తూ రిషి హోండా భూపతిపై 21-11, 21-17తో విజయం సాధించాడు.

తొలి రెండు స్థానాల్లోడెన్మార్క్ వేదికగా ఆద్యంతం హోరాహోరీగా జరుగుతున్న థామస్ కప్‌లో నాలుగు గ్రూపుల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. గత మ్యాచుల్లో ఆస్ట్రేలియాను 5-0తో ఓడించిన చైనా సోమవారం కెనడాపై 4-1తో గెలుపొందింది. గత సీజన్ క్వార్టర్ ఫైనల్లో చైనా చేతిలో భారత్ కంగుతిన్నది. ఈసారి ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలన టీమిండియా పట్టుదలతో ఉంది.



# గల్లీ క్రికెట్ ఆడిన ఆర్సీబీ ఆటగాళ్లు..

ఐపీఎల్ మ్యాచులతో బిజీగా గడుపుతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లు గల్లీ క్రికెట్ ఆడి సందడి చేశారు. సోమవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ కోసం ఢిల్లీ చేరుకున్న ఆర్సీబీ ఆటగాళ్లు స్థానికులతో కలిసి క్రికెట్ ఆడారు. హిట్టర్ టిమ్ డేవిడ్, ఆల్‌రౌండర్ రొమారియో షెపర్డ్ ఒక వీధిలో లోకల్ బాయ్స్‌లా బ్యాటింగ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఫొటోలు దిగారు. అయితే.. ఢిల్లీలోని ఏ ప్రాంతంలో వీరు గల్లీ క్రికెట్ ఆడారు? అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతోంది.పంతొమ్మిదో సీజన్‌లో చెలరేగిపోతున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లే ఆఫ్స్ రేసులో దూసుకెళ్తోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ అద్భుత ఆటతో పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఏడు మ్యాచుల్లో ఐదు విజయాలు కన్నేసింది.



# టాస్ గెలిచిన ఆర్సీబీ.. ఢిల్లీ ఓపెనర్‌గా సహిల్ పరాఖ్..

సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్ మరో మ్యాచ్ ఆడుతోంది. పంజాబ్ కింగ్స్‌పై 264 కొట్టినా గెలుపొందని ఢిల్లీ ఈసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీ కొడుతోంది. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ ఇకపై ప్రతిమ్యాచ్ అక్షర్ పటేల్ బృందానికి కీలకమే. టాస్ గెలిచిన బెంగళూరు సారథి రజత్ పాటిదార్ బౌలింగ్ తీసుకున్నాడు.

గత మ్యాచ్‌లో పంజాబ్‌పై కేఎల్ రాహుల్ (152) భారీ శతకం బాదినా బౌలర్ల వైఫల్యంతో ఓటమి పాలైన ఢిల్లీ విజయంపై కన్నేసింది. ఈ మ్యాచ్‌తో ఢిల్లీ కుర్రాడు సహిల్ పరాఖ్ ఐపీఎల్ అరంగేట్రం చేస్తున్నాడు. అదిరే ఆటతో రెండో స్థానంలో కొనసాగుతున్న ఆర్సీబీని ఓడించడం ఢిల్లీకి సవాలే.

ఆర్సీబీ తుది జట్టు : విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పాటిదార్(కెప్టెన్), జితేశ్ శర్మ(వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్, హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, రసిక్ దార్ సలాం.ఢిల్లీ తుది జట్టు : సహిల్ పరాఖ్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), నితీశ్ రానా, సమీర్ రిజ్వీ, స్టబ్స్, డేవిడ్ మిల్లర్, అక్షర్ పటేల్(కెప్టెన్), చమీర, జేమీసన్, కుల్దీప్, నటరాజన్.ఇంప్యాక్ట్ సబ్స్ -- అకీబ్ నబీ, అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్,
త్రిపురన విజయ్,
అభిషేక్ పొరెల్.



## విక్రమ్ క్రేజ్‌ను క్యాష్ చేసుకున్న పోలీసులు.. లేక్రియేషన్



కోలీవుడ్ స్టార్ యాక్టర్ విక్రమ్ ఇటీవల సరదాగా పోస్ట్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ క్లిప్‌కు 5 కోట్ల మందికిపైగా వీక్షించడంతోపాటు 6 కోట్ల లైక్స్‌ను సాధించి ఇండియావైడ్‌గా వైరల్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ వీడియో కేరళ పోలీసుల కంట పడింది. ఇంకేంటి విక్రమ్ పాపులారిటీని తమ నార్కోటిక్స్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా చేపట్టిన ప్రచార కార్యక్రమానికి వినియోగించారు. ఈ వీడియోలో విక్రమ్ ఎక్స్‌ప్రెషన్స్ అనుగుణంగా అధికారుల మిమిక్రీని మిక్స్ చేసి '60 అయినా 16 అయి నా పర్వాలేదు అనే ట్యాగ్‌లైన్‌తో ప్రతీ చోటా మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ మలయాళంలో చేశారు.

# సూర్యతోపాటు థియేటర్లలోకి విజయ్.. జననాయగన్ రిలీజ్ డేట్ ఫిక్సయినట్టేనా..

కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ కాంపౌండ్‌నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ జన నాయగన్ కార్తీ ఫేం హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్న తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం జనవరి 9నే ఈ మూవీ వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. కానీ సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయకపోవడంతో విడుదల డైలమాలో పడిపోయింది..సినిమాలో కొన్ని సన్నివేశాలు మతపరమైన బావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని.. ఆర్మీ దళాలను సమస్యాత్మక




కోణంలో చూపించారని సీబీఎఫ్‌సీ సెన్సార్ సర్టిఫికెట్‌ను జారీ చేయలేదు. ఈ మూవీ రివైజింగ్ కమిటీ ముందు స్క్రీనింగ్ అయిన తర్వాత రిలీజ్‌పై క్లారిటీ వచ్చే అవకాశమున్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ మూవీ విడుదలపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడినట్టేనన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.

లేటెస్ట్ టాక్ ప్రకారం జననాయగన్‌ను మే 14న రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. మే 8వ తేదీని కూడా పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. వీటిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే రోజున సూర్య నటించిన కరుప్పు కూడా రాబోతుందని తెలిసిందే. మొత్తానికి ఇదే నిజమైతే ఓ వైపు సూర్య, మరోవైపు విజయ్.. ఇద్దరు స్టార్ల మధ్య పోటీ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. సెన్సార్ షిప్ సమస్యల కారణంగా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ ఓటీటీ డీల్‌ను రద్దు చేసుకుందంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి లైన్‌లో ఉండబోతున్న ఈ చిత్రానికి హెచ్ వినోథ్ దర్శకత్వం వహించాడు. పూజా హెగ్డే ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మమితా బైజు కీ రోల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, నటిస్తున్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో క్రికెట్ సినీ స్టార్లు.. పృథ్వీ షాతో రామ్ చరణ్, వెంకటేష్

భారతదేశంలో ప్రస్తుతం ఐపీఎల్ 2026 క్రికెట్ జోరు ఊపందుకుంది. ప్రతి సాయంత్రం మ్యాచ్‌లు మొదలయ్యే సమయానికి అభిమానులు టీవీలకు అతుక్కుపోతూ తమ అభిమాన జట్లు, ఆటగాళ్లను ఉత్సాహంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న యువ ఆటగాడు పృథ్వీ షా తాజాగా వార్తల్లో నిలిచాడు. అతను వార్తలలో నిలవడానికి కారణం అతని ఆట కాదు, అతను దిగిన కొన్ని ప్రత్యేక ఫోటోలు. టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ హీరోలు రామ్ చరణ్, వెంకటేష్‌తో కలిసి పృథ్వీ షా ఒక ఈవెంట్‌లో కనిపించాడు. ఈ ముగ్గురు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు ఒకే చోట కలవడం అభిమానులకు ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతినే ఇస్తుంది. ముఖ్యంగా క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్న రామ్ చరణ్, వెంకటేష్‌లు పృథ్వీ షా ఆటతీరును ప్రశంసిస్తూ, రాబోయే మ్యాచ్‌లలో కూడా



ఇలానే రాణించాలని అభినందించినట్లు సమాచారం. ఈ ప్రోత్సాహం యువ ఆటగాడికి మరింత ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఐపీఎల్ సీజన్‌లో పృథ్వీ షా పెద్దగా అవకాశాలు దక్కించు కోలేకపోయాడు. అతను తన ఫామ్‌ను నిలబెట్టుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గతంలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఈ సీజన్‌లో తన ప్రతిభను మరోసారి నిరూపించుకోవాలని పట్టుదలతో ఉన్నాడు.

ఇలాంటి సమయంలో సినీ రంగానికి చెందిన ప్రముఖుల నుంచి లభించిన ప్రోత్సాహం అతనికి మరింత ఉత్సాహాన్ని కలిగించే అంశంగా మారింది.

# ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్‌కు సన్నాహాలు.. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో భారీ ప్రాజెక్ట్, హీరోయిన్ ఎవరు

భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటి, కర్ణాటక సంగీత సామ్రాజ్ఞి ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత గాథను వెండితెరపైకి తీసుకురావడానికి సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. ఆమె గానమాధుర్యం, ఆధ్యాత్మికత, సాధన ఇవన్నీ కలిసి భారతీయ సంగీ తాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తిత్వం. అలాంటి గొప్ప గాయని జీవి తం ఆధారంగా తెరకెక్కబోయే బయోపిక్‌పై సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. తన సినిమాల్లో భావోద్వేగాలను అద్భుతంగా మలచడంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గౌతమ్, ఈ బయోపిక్‌ను కూడా అంతే నైపుణ్యంతో తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించేందుకు ముందుకు రావడం విశేషం.సినిమాకు సంబంధించిన ప్రాథమిక పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలుస్తోంది. కథ, స్క్రీన్‌ప్లే, రీసెర్చ్ వంటి అంశాలపై మేకర్స్ చాలా శ్రద్ధ పెట్టినట్లు సమాచారం. ముఖ్యంగా



ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవితంలోని కీలక ఘట్టాలను నిజానికి దగ్గరగా, ప్రేక్షకులకు హృదయానికి హత్తుకునేలా చూపించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే, ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన అంశం ప్రధాన పాత్ర ఎంపిక. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి వంటి గొప్ప వ్యక్తిత్వాన్ని ఎవరు పోషిస్తారు అన్న దానిపై గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతోంది. ఒక దశలో సాయి పల్లవి పేరు బలంగా వినిపించింది. ఆమె సహజ నటన, నృత్య నైపుణ్యం, ఎమోషనల్ ఎక్స్‌ప్రెషన్స్ ఈ పాత్రకు సరి పోతాయని చాలామంది భావించారు.కానీ ఇప్పుడు మరో పేరు తెరపైకి వచ్చింది. యువ నటి రుక్మిణీ వసంత్ ఈ బయోపిక్‌లో ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఆమె ఎన్.టి.ఆర్‌తో కలిసి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెకు ఈ బయోపిక్ అవకాశం రావడం ఆసక్తికరంగా మారింది. రుక్మిణీ వసంత్‌కి ఉన్న స్క్రీన్ ప్రెజెన్స్, క్లాసికల్ లుక్, భావ వ్యక్తీకరణ సామర్థ్యం వంటి అంశాలు ఈ పాత్రకు ప్లస్ అయ్యే అవకాశముంది. అయితే, ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రను పోషించడం అంటే కేవలం నటన మాత్రమే కాదు, సంగీతంపై లోతైన అవగాహన, బాడీ లాంగ్వేజ్ స్వర మాధుర్యం వంటి అనేక అంశాలు అవ సరం. అందుకే మేకర్స్ ఈ ఎంపిక విష య ంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహ రిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ప్పటికీ, నటీనటుల ఎంపికపై స్పష్టత వచ్చిన వెంటనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# మెగా 158 రూమర్లకు ఫుల్ స్టాప్.. చిరంజీవి బాబీ కోసం భారీ ప్లాన్స్ రెడీ!



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'మెగా 158' సినిమాపై వస్తున్న పుకార్లకు చిత్ర యూనిట్ గట్టి సమాధానం ఇచ్చింది. నిర్మాత మారుతున్నారనే వార్తలను పూర్తిగా ఖండిస్తూ, ఈ ప్రాజెక్ట్‌ను వెంకట్ కె. నారాయణ తన బ్యానర్‌లోనే నిర్మిస్తున్నారని స్పష్టం చేసింది. దీంతో గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అయిన రూమర్లకు ఫుల్ స్టాప్ పడింది.ఇటీవల కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న కొన్ని సినిమాలు వాయిదా పడటంతో 'మెగా 158'పై కూడా అనుమానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఈ ప్రాజెక్ట్ నుంచి నిర్మాత తప్పుకున్నారనే వార్తలు విస్తృతంగా ప్రచారం అయ్యాయి. అయితే చిత్ర బృందం ఈ విషయాలన్నింటినీ కొట్టిపారేస్తూ, తాము ఈ సినిమాపై పూర్తి కట్టుబాటుతో ఉన్నామని ప్రకటించింది. త్వరలోనే ముహూర్తం, షూటింగ్ వివరాలు వెల్లడిస్తామని హామీ ఇచ్చింది.

ప్రస్తుతం నిర్మాత వెంకట్ కె. నారాయణ తన బ్యానర్‌లో ఉన్న సినిమాలను క్రమబద్ధంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'జన నాయగణ్' వంటి ప్రాజెక్ట్ సెన్సార్ సమస్యల కారణంగా ఆలస్యమవ్వగా, మరోవైపు యష్ హీరోగా రూపొందుతున్న 'టాక్సిక్' మూవీ కూడా వాయిదా పడింది. ఈ పరిణామాల వల్లే 'వీవస్త్రు158'పై గందరగోళం ఏర్పడింది. అయితే ఇప్పుడు పరిస్థితులు స్పష్టమయ్యాయి. ఇక సినిమా కంటెంట్ విషయానికి వస్తే, ఈ చిత్రంలో చిరంజీవి పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్. ఆయన ఒక పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు సమాచారం. గతంలో 'వాల్తేరు వీరయ్య'లో చూపించిన మాస్ అవతార్ కంటే ఈ సినిమాలో మరింత పవర్‌ఫుల్ ఎలివేషన్స్ ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మెగాస్టార్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా బాబీ అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లు, డైలాగ్స్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో, బాబీ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమాలో మాస్ ఎలిమెంట్స్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉండనుంది. ముఖ్యంగా తండ్రీ--కూతుళ్ల మధ్య సెంటిమెంట్ కథలో కీలకంగా మారి ప్రేక్షకులను కట్టిపడేస్తుందని యూనిట్ నమ్మకం వ్యక్తం చేస్తోంది. గ్యాంగ్‌స్టర్ డ్రామాతో పాటు భావోద్వేగాలు కలగలిసిన కథాంశం సినిమాకు హైలైట్ కానుంది. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నాయని సమాచారం. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. సంక్రాంతి 2027ను లక్ష్యంగా పెట్టుకుని ఈ చిత్రాన్ని విడుదల చేసే యోచనలో ఉన్నారు. 'వాల్తేరు వీరయ్య' తర్వాత మరోసారి అదే కాంబినేషన్ తాకుతున్నాయి.

# గోల్‌మాల్ 5 టీం బైకును చూశారా..? ఈ సారి రైడ్ ఎలా ఉండబోతుందంటే..



బాలీవుడ్ క్రేజీఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది గోల్‌మాల్. తాజాగా ఈ ఫ్రాంచైజీలో గోల్‌మాల్ 5 వస్తున్న విషయం తెలిసిందే. రోహిత్ శెట్టి డైరెక్షన్‌లో వస్తోన్న గోల్‌మాల్5లో బాలీవుడ్ యాక్టర్లుఅక్షయ్ కుమార్, అజయ్ దేవ్‌గన్, అర్షద్ వర్షీ, తుషార్ కపూర్, సంజయ్ మిశ్రా, వ్రజేశ్ హిర్జీ, ముఖేశ్ తివారీ, శ్రేయాస్ తల్పడే, జానీ లివర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సం బంధించిన తాజా వార్తను షేర్ చేశాడు అజయ్ దేవ్‌గన్. ప్రస్తుతం గోల్‌మాల్ 5 టీం ఊటీలో ఉంది.ఊటీ షెడ్యూల్‌లో అజయ్ దేవ్‌గన్ అండ్ టీం స్పెషల్ గా డిజైన్ చేసిన బైకుపై కూర్చుని కెమెరాకు ఫోజులిచ్చారు. ఈ సారి రైడ్ పెద్దగా ఉండబోతుంది.. వినోదం కూడా రెట్టింపు ఉండనుందని ట్వీట్ చేశాడు అజయ్ దేవ్‌గన్. గోల్ మాల్ 5తో మరోసారి ఫన్ రైడ్‌ను ప్రేక్షకులకు అందించబోతున్నట్టు తాజా స్టిల్స్ హింట్ ఇచ్చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని డిసెంబర్ 31న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. మేకర్స్ నుంచి రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావాల్సి ఉంది.

బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ 'గోల్‌మాల్ 5'లో అక్షయ్ కుమార్ నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఇందులో అక్షయ్ ఇందులో హీరోగా కాకుండా ఒక పవర్ ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నాడట. సాధారణంగా అక్షయ్ కుమార్ అంటే కామెడీ, యాక్షన్ రోల్స్‌కు కేరాఫ్ అడ్రస్, కానీ రోహిత్ శెట్టి రూపొందించే ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ 'గోల్‌మాల్'లో ఆయన విలనిజం పండించబోతున్నట్లు తెలుస్తుంది. అజయ్ దేవగన్, అర్షద్ వార్సీ, తుషార్ కపూర్ వంటి గోల్‌మాల్‌గ్యాంగ్‌కు అక్షయ్ తన విలనిజంతో ఎలా చుక్కలు చూపిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# కేక్ కట్ చేసిన లోకేశ్ కనగరాజ్ టీం.. సమ్మర్‌లో రెడీనా..

డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడని తెలిసిందే. ఐజ టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీకి అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నాడు. లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ రివేంజ్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది.మేకర్స్ క్రేజీ వార్తను షేర్ చేశారు. లోకేశ్ కనగరాజ్ టీం షూటింగ్ పూర్తి చేసింది.గెట్ రెడీ అంటూ సెట్స్‌లో టీం కేక్‌కట్ చేసిన ఫొటోలను సన్ పిక్చర్స్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. ఇప్పుడీ ఫొటోలు ట్రెండింగ్ అవుతున్నాయి. దేవదాస్ ప్రేమ, హింస, క్రైం లాంటి ఎలిమెంట్స్ తో వస్తోన్న ఈ మూవీలో లోకేశ్ కనగరాజ్ దేవదాస్‌గా నటిస్తున్నాడు. వామికా గబ్బి చంద్ర పాత్రలో నటిస్తోంది. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్నాడు.బ్లడీ బ్రూతల్




థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీ నుంచి ఇపటికే విడుదల చేసిన టీజర్లలో రక్తపు కత్తులు, రక్తపాతంతో కూడిన రొమాన్స్ లాంటి ఎలిమెంట్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేసున్నాయి. పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం 2026 సమ్మర్ కానుకగా చేయనుంది.

# 'కల్కి 2'పై భారీ అంచనాలు.. తమిళ నటుడు ఎంట్రీ.. కర్ణుడి కథతో సీక్వెల్ మరింత గ్రాండ్‌గా

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898-ఏడీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసి వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. విజువల్ గ్రాండియర్, పురాణాల ఆధారంగా భవిష్యత్ నేపథ్యంలో సాగిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'కల్కి 2'ను మరింత భారీ స్థాయిలో తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. కథను మరింత లోతుగా, భావోద్వేగపూర్వకంగా తీర్చిదిద్దేందుకు దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. మొదటి భాగంలో చూపించిన ప్రపంచాన్ని విస్తరించి, కొత్త పాత్రలు, ఆసక్తికరమైన మలుపులతో సీక్వెల్‌ను రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు.తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఈ సీక్వెల్‌లో ఒక పవర్‌ఫుల్ స్పెషల్ పాత్ర ఉండబోతుందని, అది



క్లైమాక్స్‌లో కీలకంగా మారుతుందని టాక్. ఆ పాత్ర కోసం తమిళ స్టార్ హీరో శింబును సంప్రదించినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఈ సినిమాలో నటిస్తే తమిళ మార్కెట్‌లో సినిమాకు మరింత బలం చేకూరే అవకాశముందని అంటున్నారు. మొదటి భాగం చివర్లో ప్రభాస్ పాత్రను కర్ణుడిగా చూపిస్తూ మేకర్స్ ఇచ్చిన ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. దీంతో సీక్వెల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈసారి కథ ప్రధానంగా కర్ణుడి గతం, అతని గాథ, తిరిగి రావడం వంటి అంశాలపై నడుస్తుందని సమాచారం. ఈ నేపథ్యంలో 'కర్ణ 3102 దీజ' అనే టైటిల్‌ను కూడా పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది.బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఆయన మళ్లీ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతుండగా, బిజీ షెడ్యూల్ కారణంగా అభిమానులను కలవలేకపోయానని ఆయన తెలిపారు. ప్రభాస్ కూడా త్వరలో షూటింగ్‌లో చేరనున్నారని సమాచారం.ఇక మరో ముఖ్య ఆకర్షణగా కమల్ హాసన్ కూడా ఈ సీక్వెల్‌లో కనిపించనున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ చాలా ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుండడం విశేషం. గతంలో వీరు 'గిరాఫ్తార్' సినిమాలో కలిసి నటించారు.రీ తారాగణం.. ఇక ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్, జేడీ చక్రవర్తి కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com